తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల కు ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

teenmaardesk@gmail.com
# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

**మార్చి 15 నుంచి పాఠశాలల్లో ఒంటిపూట తరగతులు**

ఈ మేరకు సర్క్యులర్ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
10వ తరగతి పరీక్షా కేంద్రాల్లో 01గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు స్కూల్


2

ములుగు | సంపుటి : 02 | సంచిక : 323 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 8 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ₹5
Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

# మహిళాభ్యుదయం మన సంకల్పం కావాలి !



ఏటా మహిళా సదస్సుల..మహిళల గురించి గొప్పగా చెప్పకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.

ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. మహిళలను గౌరవిస్తున్న మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.



ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సిందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. జిఎస్టీ రాబడులను ఎలా పెంచాలన్న ఆలోచన తప్ప ఇలాంటి విషయాల్లో చిత్తశుద్ది లేదు. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. మహిళా బిల్లుకు సంబంధించి బిల్లు పాస్ యినా అది అప్పడే అందుబాటులోకి రాలేదు. దానికి మరో ఐదేళ్లు వేచిచూడాల్సి రాక తప్పదు.

– హైదరాబాద్, మార్చి 07 (తీన్మార్ న్యూస్)



## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై హైకోర్టు కీలక తీర్పు

గవర్నర్‌కు నియామకాలను రద్దు చేసే అధికారం లేదు : హైకోర్టు

కోదండరాం, సత్యనారాయణలకు చుక్కెదురు

హైదరాబాద్, మార్చి 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో దాసోజు శ్రవణ్, సత్యనారాయణ నియామకాలను రద్దు చేయడంపై దాఖలైన పిటిషన్‌తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన నియామకాలపై దాఖలైన మరో పిటిషన్‌పై తీర్పులు

మిగతా 2 లో

## టిఎస్ ఎస్ఎస్సీ బోర్డు వెబ్సైట్‌లో పదో తరగతి హాల్ టికెట్లు

అధికారిక సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచంటూ అధికారులు ప్రకటన విడుదల

మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరగనున్న తరగతి పరీక్షలు

గత అనుభవాల దృష్ట్యా నిర్వహణలో కఠినంగా వ్యవహరించనున్నట్లు విద్యాశాఖ




తెలంగాణ పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లు గురువారం అందుబాటులోకి వచ్చాయి. అధికారిక వెబ్ సైట్ నుంచి వీటిని డౌన్లోడ్ చేసుకోవచ్చని ఎస్ఎస్సీ బోర్డు అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పరీక్షలు మార్చి 18న ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీతో ముగియనున్నాయి. మొత్తం 7 రోజులపాటు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈసారి జరగబోయే పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు.

హైదరాబాద్, మార్చి 07 (తీన్మార్ న్యూస్): కాగా 5,08 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇప్పటికే పాఠశాలలకు విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లను పంపించింది పరీక్షల బోర్డు. అయితే వెబ్ సైట్ నుంచి కూడా డౌన్లోడ్ చేసుకునేందుకు వీలుగా వీటిని మార్చి 7వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకువచ్చింది. పదో తరగతి

మిగతా 2 లో



## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరో కూల్చరు.. పడగొట్టేవాళ్లు పార్టీలోనే ఉన్నారు

కరీంనగర్ నుండే జంగ్ సైరన్ మోగబోతోందంటూ కేటీఆర్ వ్యాఖ్యలు

సీఎం రేవంత్ రెడ్డితో పాటు బండి సంజయ్‌పైనా మండిపడ్డ కేటీఆర్

చార్సవ్ బీస్ హామీలు అమలు కాకపోతే నిలదీస్తాం : కేటీఆర్

కరీంనగర్, మార్చి 07 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బయటి నుంచి ఎవరో కూల్చరని, ప్రభుత్వాన్ని పడగొట్టేవాళ్లు ఆ పార్టీలోనే ఉన్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కరీంనగర్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డితో పాటు బండి సంజయ్‌పైనా

మిగతా 2 లో

## కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి


2

పార్టీ నుంచి వెళ్లిన వారితో నష్టమేమీలేదు
పార్టీ శ్రేణులు అధైర్యపడొద్దు
ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకుని చూసుకుంటాం
బెదిరింపులకు గురిచేస్తూ పార్టీ మారాలని బలవంతపు చర్యలు మానుకోవాలి
పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## రాజ్యాంగం లౌకికత్వం ప్రమాదంలో ఉంది



బీఎస్పీపై మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల వెనుక సీఎం హస్తం

ముఖ్యమంత్రి నిర్లక్ష్యంతోనే గురుకులాల్లో 3,000 ఖాళీలు మిగిలాయి

డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

నాగర్ కర్నూల్, మార్చి 07 (తీన్మార్ న్యూస్): దేశంలో రాజ్యాంగానికి, లౌకికత్వానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొనే వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీఎస్పీ,భారాస పార్టీలు కలసి పోటీ చేయనున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం కొల్లాపూర్ లో ఏర్పాటు చేసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి

మిగతా 2 లో

## ఢిల్లీ లిక్కర్ కేసులో నేను బాధితురాలినే : ఎమ్మెల్సీ కవిత

సీఎం రేవంత్‌రెడ్డి రేసు గుర్రం కాదు కీలు గుర్రం అంటూ ఎద్దేవా

ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి సీతక్కను డిప్యూటీ సీఎం చేయాలని డిమాండ్

మీడియాతో చిట్‌చాట్ లో కల్వకుంట్ల కవిత వాఖ్యలు



హైదరాబాద్, మార్చి 07 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ కేసును డైలీ సీరియల్ లా లాగుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ కేసులో తానూ బాధితురాలినేనని అన్నారు. గురువారం వారు మీడియాతో చిట్‌చాట్ నిర్వహించి మాట్లాడారు. లిక్కర్ కేసును తన లీగల్ టీం

మిగతా 2 లో

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై హైకోర్టు కీలక తీర్పు

**మొదటి పేజీ తరువాయి**

వెలువరించింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలను హైకోర్టు కొట్టేసింది. ప్రభుత్వ సిఫార్సులపై ఎమ్మెల్సీలుగా కోదండరాంతో పాటు సత్యనారాయణలను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించారు. ఈ వ్యవహారంపై జనవరి 30న హైకోర్టు స్టే విధించింది. కోదండరాం, అలీఖాన్‌ల నియామకాలను రద్దు చేయడంతో పాటు గతంలో దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు దాఖలు చేసిన పిటిషన్‌పై కీలక తీర్పు వెలువరించింది. గత ఏడాది గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పేర్లను ప్రతిపాదిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం గవర్నర్‌ఖు సిఫార్సు చేసింది. ఆ పేర్లను గవర్నర్ తిరస్కరించడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. గత జనవరిలో కోదండరాం, అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించడంతో గవర్నర్ అమోదించారు. కోర్టు వివాదం పెండింగ్‌లో ఉండగా నియామకాలు చేపట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మరో పిటిషన్ దాఖలైంది. రెండు వేర్వేరు పిటిషన్లపై గురువారం తీర్పు వెలువడింది. ఎమ్మెల్సీల నియామకాలను రద్దు చేయడానికి గవర్నర్‌కు అధికారం లేదని, పేర్లను క్యాబినెట్‌కు తిప్పి పంపాలని స్పష్టం చేసింది. మరో పిటిషన్‌లో కోదండరాం, అలీఖాన్‌ల నియామకంపై కోర్టు స్టే విధించింది. తాజాగా నియామకాలను రద్దు చేసింది. క్యాబినెట్ ద్వారా ఎమ్మెల్సీలపై సిఫార్సులను పరిగణలోకి తీసుకుని జాబితాను గవర్నర్‌కు పంపాలని ఆదేశించింది. శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్లను అనుమతించడం ద్వారా వారికి ఊరట రద్దైంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి క్యాబినెట్ మళ్లీ కొత్తగా ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుంది. శ్రవణ్, సత్యనారాయణల నియామకంపై అభ్యంతరాలు ఉంటే క్యాబినెట్‌కు తిప్పి పంపాలని, తిరస్కరించే అధికారం గవర్నర్‌కు లేదని హైకోర్టు స్పష్టం చేసింది.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరో కూల్చరు.. పడగొట్టేవాళ్లు పార్టీలోనే ఉన్నారు

**మొదటి పేజీ తరువాయి**

మండిపడ్డారు. కరీంనగర్ నుంచే పార్లమెంట్ జంగ్ సైరన్ మోగబోతోంది. కేసీఆర్‌కు కరీంనగర్ అంటే సెంటిమెంట్. నాటి ఉద్యమ కాలాన సింహగర్జన సభకు కరీంనగరే వేదికైంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనపై కూడా కదనభేరి సభ కరీంనగర్ నుంచే మొదలు కాబోతోంది. ప్రధాని వచ్చి ఏదో హడావిడి చేసే ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలో ఉండి ఎందుకు ఫ్రస్టేట్ అవుతున్నారో నాకు తెలీదన్నారు. జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతాననేటోడు మన ముఖ్యమంత్రి అని అన్నారు. ఓ జేబు దొంగలా మాట్లాడుతున్నాడన్నారు. అవి సీఎం స్థాయిలో మాట్లాడే మాటలేనా అంటూ ఏద్దేవా చేశారు. మానవబాంబులైతామంటున్నాడు రేవంత్ కానీ, వారి పక్కనే బాంబులున్నై, అది వారు గమనించుకుంటే చాలంటూ మాట్లాడారు. ప్రజలకు కూడా అర్థం కావాలి గాడిదేదో, గుర్రమేదో. చార్సవ్ బీస్ హామీలు అమలు కాకపోతే నిలదీస్తాం. రైతుబంధును రైతుభరోసా అన్నాడు. వచ్చిందా మరి, రైతులే ఇప్పుడు రేవంత్ పాలనపై చర్చకు పెడుతున్నారన్నారు. నువ్వు నిలబడ్డ మల్కాజిగిరికి రా, నేను వస్తానని సవాల్ విసిరా కానీ, ఆ ఊసే మాట్లాడుతలేడనీ అన్నారు కేటీఆర్. ఇచ్చిన హామీలను నెరవేర్చి చూపాలని రేవంత్ కు సవాల్ విసురుతున్నానన్నారు.

# కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

పరకాల, మార్చి 07 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బి.ఆర్.ఎస్.పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండలోని వారి నివాసంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని, స్వార్థరాజకీయాల కోసం పార్టీ నుంచి వెళ్లినవారితో నష్టమేమీ లేదన్నారు. పార్టీ నుంచి ఎందుకు వెళ్లామా అని వారు కూడా తమ తప్పును గుర్తించే రోజు దగ్గరలోనే ఉందన్నారు.పార్టీ శ్రేణులు అధైర్యపడవద్దని, పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను బెదిరింపులకు పాల్పడుతూ పార్టీ మారాలని చేస్తున్న బలవంతపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యంకాని హామీలు ఇచ్చి అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

# రాజ్యాంగం లౌకికత్వం ప్రమాదంలో ఉంది



**మొదటి పేజీ తరువాయి**

ముఖ్యఅతిథిగా హాజరై మీడియాతో మాట్లాడారు. బహుజన సాధికారత, రక్షణలే భవిష్యత్ లక్ష్యంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసమే బీఎస్పీ,భారాస పార్టీల మధ్య పొత్తు కుదిరిందన్నారు. బిజెపి పాలనలో లౌకికత్వం ప్రమాదంలో పడిందన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రహస్య ఒప్పందంతో రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ ఓటమి కొంత నిరుత్సాహపర్చిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు దిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల్లో విజయం కోసం పార్టీలు వ్యూహాలను మార్చుకోవడం సర్వసాధారణమన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న, ప్రతి పక్షంలో ఉన్న పార్టీలన్నీ తమ ప్రస్థానంలో ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకొని ఎదిగినవేనని స్పష్టం చేశారు. ఇతర పార్టీలు కలిసినప్పుడు ఎన్నడూ మాట్లాడని కొందరు స్వార్దపూరితంగా బీఎస్పీ,భారాస కూటమిని నిందించడం హాస్యాస్పదమన్నారు. కూటమిగా ఏర్పడడం సరైందో కాదో చరిత్రనే సమాధానం చెబుతుందని అన్నారు. జన్వాడలో ప్రార్థన మందిరంపై దాడి జరిగితే ముఖ్యమంత్రి స్పందించలేదని విమర్శించారు.

**మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల వెనుక ముఖ్యమంత్రి హస్తం**

మంత్రి కొండా సురేఖ తనను గుండా అంటూ, బీఎస్పీని అసాంఘిక శక్తుల ముఠాగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా మాట్లాడకుండా మంత్రులతో తనపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో మతపరమైన స్వేచ్ఛ లేకుండా పోతుందన్న ఆయన మునుపెన్నడూ లేనివిధంగా బహుజన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.

**ముఖ్యమంత్రి నిర్లక్ష్యంతోనే గురుకులాల్లో ఖాళీలు**

గురుకుల ఉద్యోగాల భర్తీలో రీలింకిష్ మెంట్, డిసెండింగ్ ఆర్డర్ విధానంలో ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంవల్లే సుమారు 3,000 పోస్టులు బ్యాక్ లాగ్ గా మిగులుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను చేసిన ఎక్స్ (ట్విట్టర్) స్పందించారే తప్ప,కింది స్థాయి అధికారులకు ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని తెలిపారు.ప్రభుత్వం ఉద్యోగాలను డిసెండింగ్ ఆర్డర్ లో భర్తీ చేయకుండా 3000 మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిందని ఆరోపించారు. ఉద్యోగ నియామకాల్లో మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలుచేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

# మహిళాభ్యుదయం మన సంకల్పం కావాలి !

హైదరాబాద్, మార్చి 07 (తీన్మార్ న్యూస్): మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ధి పొందాలనలన్న బిజెపి ఎత్తుగడ తప్ప వారికి మేలు చేయాలన్న పట్టుదల, చిత్తశుద్ధి మోడీలో లేకుండా పోయింది. ఈ ఎన్నికల్లోనే వారికి రిజర్వేషన్లు అమలయివుంటే బాగుండేది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుంటున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. బేటీపడావో.. బేటీ బచావో ఓ నినాదంగా మారింది. కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉండేది. కానీ అలా జరగలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే రేప్ చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగిపోతున్నారు. అందుకే చట్టసభల్లో వారికి గౌరవం ఇచ్చేలా రిజర్వేషన్ బిల్లును తక్షణం అమలుచేసివుంటే బాగుండేది. పరిస్థితులపై మనమంతా మహిళల హక్కులపై చర్చించాలి. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా.. సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం




అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వమే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందనడంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు

సాకుండా అణగదొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు.వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యాకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో ..బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి.మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్యా,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది.

# టిఎస్ ఎస్ఎస్సీ బోర్డు వెబ్సైట్‌లో పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లు

**మొదటి పేజీ తరువాయి**

పరీక్ష రాసే విద్యార్థులు https://bse.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా తమ హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. గత అనుభవాల దృష్ట్యా మాల్ ప్రాక్టీస్ ను అడ్డుకునేందుకు, ప్రశ్నాపత్రాల నిర్వహణ విషయంలో కఠినంగా వ్యవహరించనున్నట్లు విద్యాశాఖ అధికారులు స్పష్టం చేసింది. ఎలాంటి లీకేజీలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షల నిర్వహణపై ఇటీవలే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి లోపాలు ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా లీకేజీ వంటి ఘటనలకు అవకాశం ఇవ్వొద్దని, ఇన్విజిలేటర్లు కూడా ప్రభుత్వం సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కూడా పకడ్బందీగా ఉండాలన దిశానిర్దేశం చేశారు.

**తెలంగాణ పదో తరగతి పరీక్షల షెడ్యూల్**

మార్చి 18- ఫస్ట్ లాంగ్వేజ్ (తెలుగు, కాంపోజిట్ కోర్సు)
మార్చి 19- సెకండ్ లాంగ్వేజ్ (హిందీ)
మార్చి 21- థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
మార్చి 23- మ్యాథమెటిక్స్
మార్చి 26- సైన్స్ పేపర్ -1 (ఫిజిక్స్)
మార్చి 28- సైన్స్ పేపర్ -2 (బయాలజీ)
మార్చి 30- సోషల్ స్టడీస్
ఏప్రిల్ 1- ఒకేషనల్ కోర్సు (సంస్కృతం, అరబిక్ మొదటి పేపర్),
ఏప్రిల్ 2- ఒకేషనల్ కోర్సు (సంస్కృతం, అరబిక్ రెండో పేపర్)

# ఎన్హెచ్ యం కార్యాలయం ముందు వైద్యుల ఆందోళన

*3 నెలలుగా జీతాలు చెల్లించడం లేదంటూ నిరసన వ్యక్తం*

*వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్*



హైదరాబాద్, మార్చి 07 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ కోఠిలోని కమీషనర్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మిషన్ డైరెక్టర్ ఎన్హెచ్ యం కార్యాలయం ముందు వైద్యులు ఆందోళన చేపట్టారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి 3 నెలలుగా జీతాలు చెల్లించడం లేదంటూ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1200 మంది డాక్టర్లు పల్లె దావాఖానాల్లో పనిచేస్తున్నారని, వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆర్ఎంపీ వ్యవస్థను నిర్మూలించేందుకు పల్లె దావాఖానాల్లో డాక్టర్లుగా తమను నియమించారన్నారు. గ్రామాలలో అనేక కష్టాలు పడుతూ ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం నుంచి 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం ప్రకారంగా తమకు వేతనాలు చెల్లిస్తున్నారని, కేంద్రం నుంచి నిధులు రావడం లేదనే సాకుతో తమకు జీతాలు చెల్లించకపోవడం దారుణమని మండిపడ్డారు. గత 3 నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు మంత్రులను, ఉన్నతాధికారులను కలిసిన న్యాయం జరగడం లేదని, తమ ఆవేదనను అర్థం చేసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే వేతనాలు చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

# మార్చి 15 నుంచి పాఠశాలల్లో ఒంటిపూట తరగతులు

హైదరాబాద్, మార్చి 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మార్చి ప్రారంభం నుంచి ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు దాదాపు 4 డిగ్రీల మేర పెరిగినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వేసవి ప్రారంభానికి ముందు రాష్ట్రంలో 32 నుంచి 37 డిగ్రీల మధ్య పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ తరుణంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పగటిపూట ఎండలు తీవ్రంగా ఉండడంతో తెలంగాణలో హాఫ్ డే స్కూళ్లను నడపాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది. మార్చి 15 నుంచి రాష్ట్రంలోని పాఠశాలల్లో ఒకరోజు తరగతులు నిర్వహించాలని చెప్పారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్కూల్, 12.30కి మధ్యాహ్న భోజనం, 10వ తరగతి పరీక్షా కేంద్రాలు ఉన్న స్కూల్స్ లో మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు స్కూల్ నడవనుంది. అయితే 10వ తరగతి కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్నం నుంచి తరగతులు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ పాఠశాలల్లో ముందుగా మధ్యాహ్న భోజనం అందించి ఆ తర్వాత తరగతులు కొనసాగుతాయి. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత యథావిధిగా ఉదయం తరగతులు నిర్వహిస్తామని.. విద్యార్థుల పరీక్షల అనంతరం వేసవి సెలవులపై ప్రకటన చేస్తామని విద్యాశాఖ తెలిపింది.

# ఢిల్లీ లిక్కర్ కేసులో నేను బాధితురాలినే : ఎమ్మెల్సీ కవిత

**మొదటి పేజీ తరువాయి**

చూసుకుంటుందన్నారు. అది పెద్ద కేసు కాదన్నారు. కేసుపై ఫైట్ చేస్తానని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి రేసు గుర్రం కాదు కీలు గుర్రం అంటూ ఎద్దేవా చేశారు. రేవంత్ డీఎన్ఏలో బీజేపీ ఉందని, ఆయన బీజేపీలో చేరే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టులల్లో నీళ్లు ఉన్నా ఇవ్వలేని పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్‌ను బద్నాం చేయడానికే కాళేశ్వరంలో నీళ్లు ఉన్న వదలడం లేదన్నారు. తెలంగాణను ఎడారి చేయాలని చూస్తున్నట్లు ఉందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు ఆత్మహత్యలపై సమీక్ష చేయటం లేదన్నారు. రోస్టర్ విధానంతో మహిళా రిజర్వేషన్లు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఉద్యోగాల్లో మహిళా రిజర్వేషన్లపై శుక్రవారం ధర్నా చౌక్ వద్ద దీక్ష చేస్తామని ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవకపోతే ప్రజలకే నష్టమన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి సీతక్కను డిప్యూటీ సీఎం చేయాలని డిమాండ్ చేశారు. ఆమె అది పెద్ద కేసు కాదన్నారు.

# ఎనమాముల వ్యవసాయ మార్కెట్‌కు 3రోజులపాటు సెలవులు

## సెలవు రోజుల్లో రైతులు ఉత్పత్తులు తీసుకురావద్దని కోరిన అధికారులు

## మార్చి 11న ప్రారంభంకానున్న క్రయవిక్రయాలు

వరంగల్, మార్చి 07 (తీన్మార్ న్యూస్): శుక్రవారం నుండి మూడు రోజుల పాటు వరంగల్ ఎనమాముల వ్యవసాయ మార్కెట్‌కు సెలవులు ప్రకటించారు. మార్చి 08 శుక్రవారం మహాశివరాత్రి, 9వ రెండో శనివారం, 10వ తేదీన ఆదివారం కావడంతో తిరిగి వ్యవసాయ మార్కెట్ సోమవారం ప్రారంభమవుతుందని రైతులకు గమనించాలని అధికారులు సూచించారు. 11వ తేదీ నుంచి మార్కెట్‌లో క్రయవిక్రయాలు యథావిధిగా కొనసాగుతాయని మార్కెట్ అధికారులు తెలియజేశారు. రైతులు సెలవు రోజుల్లో మార్కెట్‌కు వ్యవసాయ ఉత్పత్తులు తీసుకురావద్దని కోరారు. రేపటి నుంచి వరుసగా మూడు రోజులు సెలవులు ఉండడంతో తమ పంటను అమ్ముకోవడానికి నేడు రైతులు మార్కెట్‌కు క్యూ కట్టే అవకాశం ఉంది. మిర్చి పంట ఎక్కువ రోజులు నిల్వ ఉంచితే పాడైపోయే ప్రమాదం కూడా ఉంది. దీంతో ఆలస్యం చేయకుండా మిర్చి పంటను ఇవాళే అమ్ముకునేందుకు రైతన్నలు మార్కెట్‌కు తరలించే అవకాశం ఉందని తెలుస్తోంది.



తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఇండియా కూటమిలో కుంపట్లు

విభిన్న రాజకీయ దృక్పథాలుకలిగిన పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ఇండియా కూటమి ఎన్నిక లకు ఇంకా చాలా ముందే కకావికలమైంది. ఆ కూటమి ఏర్పడి ఇంకా ఆరునెలలైనా కాలేదు. రెండు ప్రధాన పార్టీ లు ఇప్పటికే కూటమికి దూరమయ్యాయి. జనతాదళ్ (యు) నాయకుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఏకంగా కూటమికి గుడ్‌బై చెప్పి బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డిఏ కూటమిలో చేరారు. ఇండియా కూటమికి ఆదిలోనే హంస పాదులా చండీగఢ్ మేయర్ ఎన్నికలో ఎదురుదెబ్బ తగిలింది.ఇప్పుడు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు కొనసా గుతుందని అంటూనే 16 సీట్లకు తమ పార్టీ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటుపై చర్చ లు జరుగుతున్నాయని ప్రకటిస్తూనే ఈ 16 స్థానాలకు అభ్యర్థుల పేర్లను అఖిలేష్ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ ఆక్షేపణ తెలిపింది. కాంగ్రెస్‌కి 11 స్థానాలను ఆయన ఇవ్వ జూపడాన్ని ఆ పార్టీ తోసిపుచ్చింది. మరో వంక పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఇండియా కూటమిలో కొనసాగుతూనే కాంగ్రెస్‌కి రెండ న్న లోక్‌సభ సీట్లకు మించి ఇచ్చే ప్రసక్తి లేదని స్పష్టం చేస్తోంది.గత లోక్‌సభ ఎన్నికల్లో పశ్చి మ బెంగాల్‌లో కాంగ్రెస్ రెండు సీట్లను మాత్రమే గెల్చుకున్న సంగతి తెలిసిందే.అలాగే, కాంగ్రె స్ నాయకుడు రాహుల్ గాంధీ జరుపుతున్న భారత్ జోడో న్యాయయాత్రలో తమ పార్టీ కార్యకర్తలు పాల్గొన బోరని మమత ఇంతకుముందు ప్రకటించారు. అదే విధంగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షమైన ఆమ్ ఆద్మీపార్టీ (ఆప్) కూడా రాహుల్ యాత్రలో తమకార్య కర్తలు పాల్గొనబోరని ప్రకటించింది. గత ఏడాది చివర లో జరిగిన మధ్యప్రదేశ్ అసెంబ్లి ఎన్నికల్లో సమాజ్ వాదీ పార్టీ తన అభ్యర్థులను నిలబెట్టినప్పుడు కాంగ్రెస్ మద్దతు ఇవ్వలేదు.దాంతో ఆగ్రహించిన సమాజ్ వాదీ పార్టీ ఇప్పుడు బదులు తీర్చుకుంటోంది. అప్పట్లో అఖిలేష్- వకిలేష్ ఎవరో తనకు తెలియదంటూ మధ్య ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుడు కమలనాథ్ చేసిన వ్యాఖ్యకు అఖిలేష్ నొచ్చుకున్నారు. ఇండియా కూటమిలో ఒడిషా ముఖ్యమంత్రి, బీజేడీ అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ చేరుతారోలేదో తెలియదు. ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ నిర్ణయం మహారాష్ట్ర రాజకీయాలపై ఆధారపడి ఉంటుంది. అక్కడ ఆయన అన్న కుమారుడు అజిత్‌పవార్ ఎన్సీపీ చీలిక వర్గం నాయకునిగా ఏక్‌నాథ్ షిండే మంత్రివర్గంలో ఉప ముఖ్యమం త్రి హోదాలో కొనసాగుతున్నారు. ఆయన వేరుపడటం తో ఎన్సీపీ ఇంతకుముందే బలహీన పడింది. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలను సంప్రదించకుండా రాహుల్ గాంధీ జోడోన్యాయయాత్రను ప్రారంభించ డం వల్ల సెక్యులర్ పార్టీలకు గుర్రుగా ఉంది. ఇండియా కూటమి నుంచి ఒక్కొక్క పార్టీ బయటికి వచ్చేందుకు ఆలోచనలు చేయడానికి ముఖ్యకారణం ఇదే. అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్‌తో పొత్తు కొనసాగుతుందని చెబుతూనే, ఆ పార్టీ కోరినన్ని సీట్లను ఇవ్వడానికి నిరాకరి స్తున్నారు.అలాగే, అఖిలేష్ యాదవ్ ఎంపిక చేసిన నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ యత్నాలు కొనసాగిస్తోంది. ఈ కారణంగా ప్రతిష్టాత్మకమైన రాయ బరేలీ స్థానాన్ని సైతం ఇవ్వదేమోనన్న అనుమానం కాంగ్రెస్ నాయకుల్లో బయలుదేరింది.ఈ స్థానానికి పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అమేథీ నియోజకవర్గంలో రాహుల్ గాంధీ ఓడి పోయారు. ఆయన కేరళలోని వయనాడ్‌లో క్రిందటి సారి విజయం సాధించారు. ఈసారి కూడా అక్కడే పోటీ చేయాలని ఆయనపై పార్టీ శ్రేణులనుంచి ఒత్తిడి వస్తోంది.అయితే, సోనియాకానీ, రా హుల్ కానీ, ఇంకా నిర్ణయించుకోలేదు.ఇండియా కూటమిలో నికరంగా మిగిలే పార్టీలు లాలూప్రసాద్ నేతృత్వంలోని ఆర్‌జేడీ. ఎంకె స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె. ఈ రెండు పార్టీల తో కాంగ్రెస్ పొత్తుకుదుర్చుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఆ పార్టీలు కోరినన్ని సీట్లు ఇవ్వడానికి కాంగ్రెస్‌కి అభ్యంతరం లేదు. బీహార్‌లో కులగణనను అమలు జరపాలని తమ పార్టీ, వద్దని బీజేపీ ఒత్తిడి తేవడం వల్లనే నితీశ్ తమ కూటమినుంచి బయటికివెళ్ళిపోయారని రాహుల్ అంటున్నారు. నితీశ్ లేకపోయినా, బీహార్‌లో మహాఘటబంధన్ సీట్లసర్దుబాటుచేసు కోగలదనీ, సామాజిక న్యాయం అంశంపై దృష్టిని కేంద్రీకరిస్తూ ప్రచారం చేస్తామని ఆయన అంటున్నారు. ఆయన వేరుపడటంతో ఎన్సీపీ ఇంతకుముందే బలహీనపడింది. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలను సంప్రదించకుండా రాహుల్ గాంధీ జోడోన్యాయయాత్రను ప్రారంభించ డం వల్ల సెక్యులర్ పార్టీలకు గుర్రుగా ఉందిఇండియా కూటమిలో ఒడిషా ముఖ్యమంత్రి, బీజేడీ అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ చేరుతారోలేదో తెలియదు. ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ నిర్ణయం మహారాష్ట్ర రాజకీయాలపై ఆధారపడి ఉంటుంది. అక్కడ ఆయన అన్న కుమారుడు అజిత్‌పవార్ ఎన్సీపీ చీలిక వర్గం నాయకునిగా ఏక్‌నాథ్ షిండే మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రి హోదాలో కొనసాగుతున్నారు. ఆయన వేరుపడటం తో ఎన్సీపీ ఇంతకుముందే బలహీనపడింది. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలను సంప్రదించకుండా రాహుల్ గాంధీ జోడోన్యాయయాత్రను ప్రారంభించ డం వల్ల సెక్యులర్ పార్టీలకు గుర్రుగా ఉంది. ఇండియా కూటమి నుంచి ఒక్కొక్క పార్టీ బయటికి వచ్చేందుకు ఆలోచనలు చేయడానికి ముఖ్యకారణం ఇదే. ఇండియా కూటమి నేతృత్వాన్ని నితీశ్ ఆశించారు. అయితే కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే పేరును ఖరారు చేయడం ఆయన అసంతృప్తికి కారణం.

# కరువును కలిసికట్టుగా ఎదుర్కొందాం

**– రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది**
**– ఆన్‌లైన్‌లో 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్**



హైదరాబాద్: కరువొచ్చినా.. ఎంత కష్టం వచ్చినా రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థితులున్నాయనీ, కలిసికట్టుగా దాన్ని ఎదుర్కొందామని ఆయన పిలుపునిచ్చారు. ఏడాదిగా సరైన వర్షపాతం లేకపోవటంతో రిజర్వాయర్లలో నీళు అడుగంటుతున్నాయనీ, అందుకే అన్ని ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. రిజర్వాయర్ల నుంచి నీళ్లను విడుదల చేయాలని కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లోని రైతులు, నాయకులు డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. వారందరూ పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే వేసవిలో తాగునీటి కష్టాలు రాకుండా చూడాల్సిన అవసరముందనీ, అందుకనుగుణంగా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బుధవారం హైదరాబాద్‌లో ఉదయం తన నివాసం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ సెక్రెటరీ, కమిషనర్ రఘునందనరావు, డైరెక్టర్ గోపి, రైతు సంఘాల ప్రతినిధులు సుంకెట అన్వేష్ రెడ్డి, నల్లమల వెంకటేశ్వరరావు, వై.వెంకటేశ్వరరావు సచివాలయం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి పలువురు రైతులు కాన్ఫరెన్స్‌లో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. తాము పండిస్తున్న పంటల ద్వారా లాభాలు సాధిస్తున్న తీరును వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,601 రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్‌కు అనుసంధానం చేసి నేరుగా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. తొలి విడతలో ప్రయోగాత్మకంగా 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను నెలకొల్పింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రూ.97 కోట్లతో ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. దీంతో రాష్ట్ర అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులు నేరుగా గ్రామాల్లో, పంట పొలాల్లో ఉండే రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోనున్నారు. పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలతో పాటు అధునాతన మెళకువలను ఎప్పటికప్పుడు వారికి అందించనున్నారు. ఆదర్శ రైతులు తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేందుకు ఈ కార్యక్రమం వీలు కల్పిస్తుంది. రైతు నేస్తం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ ప్రతి సీజన్లో రైతులు ఎదుర్కొనే సమస్యలను దృష్టిలో పెట్టుకుని, ఎప్పటికప్పుడు వారికి సలహాలు, సూచనలిచ్చేందుకు రైతు నేస్తం ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు నేరుగా వ్యవసాయ నిపుణులతో మాట్లాడేందుకు వీలు కలుగుతుందని చెప్పారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరికి వెళుతున్నదనీ, అందులో భాగంగానే రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. విత్తనాలు, ఎరువులు, ఏ పంట వేయాలనేది మొదలు పండించిన పంట ఉత్పత్తులను అమ్ముకునేంత వరకూ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పంటలకు గిట్టుబాటు ధరే కాకుండా లాభసాటి ధర రావాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకెళుతున్నదని తెలిపారు.

రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతులకు విత్తనాలు అందుబాటులోకి తీసుకురావటం, ఐకేపీ సెంటర్లు, మార్కెట్ యార్డుల ద్వారా పంట ఉత్పత్తుల కొనుగోలు కార్యక్రమాలన్నింటినీ చేపడతామని వివరించారు.రాష్ట్రంలో దాదాపు 26 రకాల పంటలు పండటానికి అనుకూలమైన భూములు, వాతావరణం ఉందని ఆయన తెలిపారు.

కేవలం వరి లేదా పత్తి మిర్చి పంటలకే పరిమితం కావద్దని రైతులకు సూచించారు. ఇతర పంటలను కూడా సాగు చేయాలనీ, పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. తక్కువ నీళ్లతో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి, ఎక్కువ లాభాలు వచ్చేలా పంటల ప్రణాళికలను రూపొందించుకోవాలని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన సూచనలతో ప్రభుత్వం ఇటీవలే పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చిందని సీఎం గుర్తు చేశారు. రైతులు ఏదైనా ఆపదతో చనిపోతే ఆ కుటుంబాన్ని రైతు బీమా పథకం ఆదుకుంటుందని తెలిపారు. పంట పెట్టుబడి పెట్టినప్పటి నుంచి కరువు వచ్చినా, వరదొచ్చినా నష్టపరిహారం అందుతుందనీ, రైతులు పెట్టిన పెట్టుబడి వారికి తిరిగి వస్తుందని స్పష్టం చేశారు. దీంతో రైతులు ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి ఉండబోదని స్పష్టం చేశారు. ఎన్ని కష్టాలొచ్చినా రైతులు ధైర్యం కోల్పోవద్దనీ, ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం అన్నారు.

## టానిక్ వైన్ షాప్‌కి ఎక్సైజ్ శాఖ బిగ్ షాక్

తెలంగాణ : ఎలైట్ లిక్కర్ షాపు 'టానిక్'కు ఎక్సయిజ్ శాఖ షాక్ ఇచ్చింది. గత ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీతో ఇప్పటివరకూ అర్ధరాత్రి రెండు గంటల వరకూ మద్యాన్ని అమ్ముకునే వెసులుబాటు కొనసాగింది.

ఇకపైన అన్ని మద్యం దుకాణాల తరహాలోనే రాత్రి 11 గంటల వరకే సేల్స్ ఉండాలని స్పష్టం చేసింది. మూడు రోజుల పాటు వరుసగా సోదాలు నిర్వహించి పన్నుల ఎగవేతకు పాల్పడినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన ఎక్సయిజ్ డిపార్టుమెంటు... ఇప్పుడు దాని టైమింగ్స్ ను కుదించింది. నగరంలో ఉన్న అన్ని టానిక్ లిక్కర్ షాపులను రాత్రి 11 గంటలకు మూసేయాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నది. తక్షణం ఇది అమల్లోకి రానున్నట్లు క్లారిటీ ఇచ్చింది. ఈ నోటీసుల జారీ చేయడానికి ముందే గత ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక అనుమతులను (టైమింగ్స్ విషయంలో) రద్దు చేసింది. ప్రస్తుతానికి ఈ విషయంలో ఆంక్షలు విధించిన ఎక్సయిజ్ శాఖ.. రానున్న రోజుల్లో విదేశీ మద్యం అమ్మకాలు, జీఎస్టీ వసూళ్ళ తదితరాలపై ఎలాంటి నిబంధనలు విధిస్తుందన్నది కీలకంగా మారింది.

# ఘనంగా కూనూరు దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు





**– హాజరైన అభిమానులు, యువకులు మరియు గ్రామస్తులు**



**హైదరాబాద్, మార్చి 07(తీన్మార్ న్యూస్): ప్రముఖ వ్యాపారవేత్త కూనురు సాయి కుమార్ గౌడ్ – మాధవి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ నాగోల్ లోని తన నివాసంలో అభిమానులు, యువత గ్రామ ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొని పూలమాల, శాలువాతో సత్కరించి, అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.**



# అటవీ అధికారులు నిద్రపోతున్న వేళ

- వాల్టా చట్టానికి తూట్లు
- కట్టెల దందాకు కేరాఫ్ అడ్రస్ వనపర్తి జిల్లా
- లారీలలో విచ్చలవిడిగా టన్నులకొద్ది కలప అక్రమ రవాణా...
- ప్రభుత్వానికి లక్షల రూపాయలు గండి
- అధికారులకు పక్కాగా సమాచారమిచ్చిన పట్టించుకోవడం లేదు
- మామూళ్ల మత్తులో అధికారులు
- జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటారా...చూడాలి
- మొక్కలను పెంచడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయిలు



వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 07 (తీన్మార్ న్యూస్): వాతావరణం కలుషితం కాకుండా మానావళిని కాపాడుతున్న పచ్చని చెట్లను విచ్చలవిడిగా నరికివేస్తున్నారు. యథేచ్ఛగా కలపను తరలిస్తున్నారు. వేసవిలో నీడనిచ్చే చెట్లు కనుమరుగు అవుతున్నాయని మండలం ప్రజలు ఆరోపిస్తున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో కట్టెల దందాకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. టన్నులకొద్దీ కలప లారీలల్లో మరియు ట్రాక్టర్లలో తరలించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఏ మాత్రం భయం లేకుండా ట్రాక్టర్లు, బొలెరో వాహనాలు మరియు లారీలో కలపను తరలిస్తున్నా, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని సమీప గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడిచి వ్యాపారాలు చేస్తున్నారంటే అధికారులు ఏ మేరకు వ్యాపారులతో లాలూచి పడ్డారో అర్థం చేసుకోవచ్చు. ప్రతి రోజు



రోడ్డు మార్గాల్లో కలప తరలుతోంది. చీకటి, పగలు తేడా లేకుండా కలప తరలిస్తున్నారు. చేయి తడిపితే ఎటువంటి ఇబ్బంది ఉండదని, లేనిపక్షంలో వేలకు వేలు అపరాధ రుసుం వేసి చేస్తున్నారని అంటున్నారు. విపరీతంగా చెట్లు నరికివేయడంతో వాతావరణ సమతుల్యం దెబ్బతిని వర్షాలు కురవక కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంటుందని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు. అడవులు కనుమరుగు అవడంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చెట్ల నరికివేతను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు. మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది. అడవులను రక్షించడంతో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వాల్టా చట్టం రూపొందించింది. చెట్లను నరికి వేయాలంటే అటవీశాఖ, రెవెన్యూ శాఖ సంబంధిత గ్రామ పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. కానీ ఇది ఎక్కడా అమలు కావడం లేదు. దీంతో అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను, గుట్టలను అడవులలో ఉన్నటువంటి చెట్లను నరికి వేస్తూ ఇటుక బట్టీలకు మరియు కట్టెల మిషన్లకు యథేచ్ఛగా తరలిస్తున్నారు. వన సంపద సంరక్షణ కోసం తీసుకువచ్చిన వాల్టా చట్టం అధికారులు నిర్లక్ష్యంతో నీరుగారుతోంది. నెలవారీ మామూళ్లు కి అలవాటు పడ్డ అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించడంతో కలప రవాణా వ్యాపారులు ఆడిందే ఆట పాడిందే పాట లాగా తమ దందాను మూడు పూలు ఆరు కాయలు లాగా కొనసాగిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయని మండలం ప్రజలు, ప్రకృతి ప్రియులు, మేధావులు అంటున్నారు.

## ఊళ్లలోకి జంతువులు

చెట్లను నరికివేయడం, అడవులను ధ్వంసం చేస్తుండటంతో జంతువులు ఆసరా కోల్పోయి ఊళ్లలోకి వస్తున్నాయి. నిత్యం చిరుతలు, ఎలుగుబంట్లు ఊళ్లలో సంచరిస్తున్న విషయాలు పత్రికల్లో చూస్తూనే ఉన్నాం. ఇక జింకలు, దుప్పిలు, నెమళ్లు మేత కోసం పంటపొలాలవైపు వస్తున్నాయి. అడవులు నాశనం చేయడంతోనే ఈ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆధునిక యంత్రాలను వినియోగించే గుట్టుచప్పుడు కాకుండా చెట్లను నరికి వేస్తూ వాహనాల్లో తరలిస్తున్నారు. ప్రతి రోజూ ట్రాక్టర్లు, లారీల ద్వారా కలప తరలుతోందనే విషయం తెలియదు.

## కాసులు కురిపిస్తున్న దందా

వేప, తుమ్మ చెట్లను సైతం అక్రమార్కులు వదలడం లేదు. పంట చేలు గుట్టల ప్రాంతాలోని చెట్లు, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలు నేలకులుస్తున్నారు. కలప వ్యాపారులు తక్కువ ధరకు చెట్లను కొనుగోలు చేస్తున్నారు. వాటిని నరికి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ క్వింటాళ్ల చొప్పున అమ్ముకుంటున్నారు. చెట్ల నరికివేత పై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కలపను అధిక ధరలకు విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## దళారులపై చర్యలు తీసుకోవాలి

మొక్కలను పెంచడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయిలు కేటాయిస్తూ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. చెట్లు నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రజలకు చెట్టు యొక్క ఆవశ్యకతను వివరించాలి. చెట్లను నరికివేసిన కారణంగా భవిష్యత్తులో మరిన్ని కరువు కాటకాలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా చెట్లను సంరక్షించాలి.

# 4వ బెటాలియనలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




మామునూర్, మార్చి 07 (తీన్మార్ న్యూస్): నాలుగో బెటాలియన్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బెటాలియన్ లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగుల అందరిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస రావు బెటాలియన్ లో విధులు నిర్వహిస్తున్న ప్రతి మహిళా ఉద్యోగికి బెటాలియన్ కమాండెంట్ తరపున అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారికి బహుమతులు అందజేయడం జరిగింది .అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇన్స్పైర్ ఇన్క్లూజన్ అని థీమ్ తో ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ప్రస్తుత కాలంలో మహిళా మణులు కుటుంబం కోసం రోజు చేసే సేవలు వెలకట్టలేనివని, ఆర్థిక ,సామాజిక, సాంస్కృతిక రంగాలలో మహిళలు విశేష ప్రతిభా పాటవాలను కనబరుస్తున్నారని ఇదేవిధంగా రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు కృష్ణప్రసాద్ ,వీరన్న ఆర్ ఐలు శోభన్,పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు ,రాజ్ కుమార్ ,అశోక్, దయాశీల, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు

- జిల్లా కలెక్టర్
- మహిళగా జన్మించినదుకు ప్రతి మహిళ గర్వపడాలి
- ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో ముందుకు సాగిపోవాలి

ములుగు జిల్లా, మార్చి 07 (తీన్మార్ న్యూస్): గురువారం ములుగు కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) పి శ్రీజ తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగిపోవాలి అని ప్రతి మహిళ ఆరోగ్యంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళా దినోత్సవం ఒకరోజు మాత్రమే మహిళలకు కేటాయించలేదని ప్రతి రోజు మహిళల రోజే అని, మహిళతోనే సృష్టి మొదలవుతుందని తెలిపారు. ఒక మహిళ ఆపదలో ఉంటే తోటి మహిళలు అండగా నిలబడాలని వారిలో మనోధైర్యాన్ని నింపాలని మహిళలు అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించు






కొని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలు నేనేం సాధిస్తాను, నాతో ఏం జరుగుతుంది అని నిరాశ నిస్పృహలకు లోను కాకుండా నిరంతరం సంకల్పంతో ఆత్మస్థైర్యంతో ధైర్యంగా అనుకున్నది సాధించాలని ఎంతోమంది మహిళ లు ఉన్నత శిఖరాలను అధిరోహించారని ములుగు జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఉండే మహిళలు కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ మొదటగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లను సందర్శించారు. అనంతరం సమావేశ మందిరంలో కేక్ కట్ చేసి మహిళ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. మహిళ దినోత్సవ సందర్భంగా మహిళా ఉద్యోగులకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. జిల్లాలోని మహిళ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ పి శ్రీజ లను శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మహిళ ఉద్యోగులు సంస్కృతిక కార్యక్రమా లతో అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత, ఇతర అధికారులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యా వాలంటీర్లను వచ్చే విద్యాసంవత్సరం నుంచి విధుల్లోకి తీసుకోవాలి

భువనగిరి, మార్చి 07(తీన్మార్ న్యూస్): రాబోయే జూన్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యా వాలంటీర్లను రెన్యువల్ చేస్తూ, విధుల్లోకి తీసుకోని వారికి ఉపాధి కల్పించాలని సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని టిఎన్జీఓ భవన్ లో జరిగిన రాష్ట్రస్థాయి విద్యా వాలంటీర్ల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ 2018-2019 విద్యా సంవత్సరంలో పనిచేసిన సుమారు 12వేల మంది విద్యా వాలంటీర్లను జూన్ 2024 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ప్రభుత్వ పాఠశాలలో రెన్యువల్ చేసి విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే విద్యా వాలంటీర్ల వివరాలను వెబ్ సైట్ లో పొందుపరిచి, గతంలో విద్యా వాలంటీర్లుగా పనిచేసిన వారికి పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఆయన కోరారు. నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, భువనగిరి, తుంగతుర్తి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామెల్, టీ పీ ఆర్టీ యూ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి లకు విద్యా వాలంటీర్ల సమస్యలను, విద్యా వాలంటీర్లు ప్రతిపాదించిన డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను విద్యా వాలంటీర్ల రాష్ట్ర అధ్యక్షులు కే.సత్తయ్య ద్వారా పంపించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో విద్యా వాలంటీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.సత్తయ్య, ప్రధాన





కార్యదర్శి ఎం.సైదులు యాదవ్, ఉపాధ్యక్షురాలు జి.కవిత, ఎం. యాకయ్య, ఎండి హన్సిఫ్, డి.మంగమ్మ, గోపిక, సంపత్ కుమార్, ఆంజనేయులు, పుష్ప, రాం కిషన్, రాజయ్య,తాళ్ల రవి, రజిత, లావణ్య, శివలాల్, పాండు , మరియు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చినసుమారు 150 మంది విద్యావాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





రాజాపేట, మార్చి 07(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలంలోని పుట్టగూడెం, నరసాపురం, రాజపేట గ్రామాలలో సిసి రోడ్లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. గురువారం సిసి రోడ్ల ప్రారంభించిన అనంతరం ఆయన ప్రజలనుదేశించి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో తాను ముందుంటానని, ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలని మిగతా సమయంలో కేవలం అభివృద్ధి పైనే దృష్టి సారిస్తానని ఆయన చెప్పారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు డప్పు చప్పులతో స్వాగతం పలికి బీర్ల ఐలయ్యను ఘనంగా సన్మానించారు. రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐదేని నవీన్ కుమార్, నమిల అధ్యక్షులు బత్తిని సుధాకర్, రాంజీ నాయక్, విఠల్ నాయక్, రైతు సమన్వయ సమితి మండల శాఖ అధ్యక్షులు గౌటి లక్ష్మణ్, నమిల కేదారి, మేడిశెట్టి సురేందర్, జడ్పిటిసి చామకూర గోపాల్, బొద్దుల నగేష్, నాగిర్తి రాజిరెడ్డి, గోలనకొండ బిక్షపతి, రాజపేట మండల యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నింజా నరేష్ కుమార్, తదితరులు ఉన్నారు.



# సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసన సభ్యులు నాయిని



హన్మకొండ, మార్చి 07 (తీన్మార్ న్యూస్): హన్మకొండ 4వ డివిజన్ యదవ్ నగర్ లో సాయి బాబా టెంపుల్ ను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 4వ డివిజన్ యాదవ్ నగర్ లో ఉన్న సాయి బాబా టెంపుల్ ను వరంగల్ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరారు. అనతరం దేవాలయ కమిటీ సభ్యులు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అద్యక్షుడు బి. శ్రీధర్ యాదవ్, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి కుమార్ యాదవ్, సాయి బాబా దేవాలయం కమిటీ అద్యక్షులు జంగా రమేష్, తుల శ్రవణ్, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, కార్పొరేటర్ అశోక్ కార్పొరేటర్ దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తండా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం




పాలకవీడు, మార్చి 07(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలంలోని కొత్త తండా పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా గురువారం రోజున పిల్లలు ఒకరోజు ఉపాధ్యాయులు స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ధర్మరాజు మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు తమని తాము పరిపాలించుకుని జ్ఞానం మరియు సాధనాలు కలిగి ఉండేలా ప్రతి అంశం పట్ల అవగాహన పెంచుకోవడమే అని ఉపాధ్యాయుడు ఆ దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శేఖర్, మరియు ఎర్రయ్య తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**– రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జిల్లెల చిన్న రెడ్డి**

**– యువ నాయకులు జిల్లెల ఆదిత్య రెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 07 (తీన్మార్ న్యూస్): వనపర్తి కేంద్రంలోని తిరుమలయ్య గుట్ట సమీపంలో ఉన్న రేడియంట్ హై స్కూల్ దగ్గర పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కమిటీ అద్దాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రణాళికా సంఘం అధ్యక్షులు ఏఐసిసికార్యదర్శి డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి మరియు వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి ప్రారంభించారు. పూజ అనంతరం పరవస్తు క్రియేటివ్ ఏర్పాటు చేసిన ఉచిత కంటి అద్దాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, వెంకటనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సహదేవ్ యాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్



అధ్యక్షుడు దివాకర్ యాదవ్య, ఏఐపిసి జిల్లా కన్వీనర్ వంశి నాగిరెడ్డి, చీర్ల జనార్ధన్ భాస్కర్, బాబా జనుపల్లి మహేశ్వర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి సాయి రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, రత్న కుమార్ రెడ్డి, కృష్ణ కుమార్ రెడ్డి, పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరాలు పాల్గొన్నారు.

# దేవుడి భూములను కాపాడుకుందాం



**– రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి**

పెబ్బేరు, మార్చి 07(తీన్మార్ న్యూస్): పెబ్బేరు పట్టణంలోని చెలిమిళ్లకు చెందిన టీచర్ దొడ్ల దయానంద్ తండ్రి దొడ్ల పెద్ద శ్రీనివాసులు దశదిన కర్మ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. మృతుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో వారంతపు సంత స్థలం వివాదానికి సంబందించిన అంశలపై చర్చించారు. దేవుడి భూములు దేవుడికే చెందాలన్నారు. దేవుడి మన్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సంత స్థలం విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి సంత స్థలాన్ని కాపాడేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. దేవదాయక శాఖ మంత్రి కొండా సురేఖ సంత స్థలం విషయంపై చర్చిస్తామన్నారు. సంత స్థలాన్ని కాపాడి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, రవీందర్ నాయుడు, కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, బుల్లెట్ రాముడు, దేవన్న గౌడ్, టైలర్ రాజు, రాజు గౌడ్, భరత్ కుమార్, గంధం అంజి, వడ్డె అంజి, ఖాసీం, మేఘా రెడ్డి, దయానంద్, తదితరులు ఉన్నారు.

# కక్కిరేణిలో మహిళా దినోత్సవం





రామన్నపేట, మార్చి 07(తీన్మార్ న్యూస్): సృష్టికి మూలం మగువ. ఆకాశంలో సగం, అవనిలో సగం మహిళ కాస్త ప్రోత్సహిస్తే అవకాశాల లోనూ సగం అంతకు మించి అని నిరూపించే స్థితికి వచ్చింది నేటి మహిళ. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని కక్కిరేణి గ్రామంలో ఉపాధి కూలీ పనులు చేసే దగ్గర ఫీల్డ్ అసిస్టెంట్ కె.ఉదయ్ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఆర్థిక రంగంలో మహిళల పురోగతి దేశ ప్రగతి మహిళా సాధికారత మీద ఆధారపడి ఉంది. మహిళా సాధికారత లేకుండా దేశ శ్రేయస్సును ఊహించలేం అంటే అతిశయోక్తి కాదు. మహిళా సాధికారత సాధించడానికి, ఆర్థికంగా మహిళలు బలోపేతం కావడానికి, దేశ ఆర్థిక రంగంలో మహిళలు కీలక భూమిక పోషించడానికి విధానాలలో మార్పులతో పాటు సామాజిక చైతన్యం, కుటుంబ ప్రోత్సాహం ఎంతో అవసరం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు చిల్ల సునీత, నల్ల గంగమ్మ, ఎల్లమ్మ, కవిత, సోమనబోయిన సువర్ణ, కళమ్మ, పద్మ, జోగు అండాలు, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ సైన్స్ ఎగ్జిబిషన్





రామన్నపేట, మార్చి 07(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రైమరీ, విద్యార్థులచే గురువారం సైన్స్ ఏక్సిబిషన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పర్యావరణం, జల వనరుల సంరక్షణ, వాతావరణ కాలుష్యం, ఖగోళ, జీవ, రసాయన ఎరువులు, భూసార పరిరక్షణ, కలుషిత ఆహారం, అడవుల పరిరక్షణ, ఆరోగ్య సమస్యలు తదితర అంశాలపై వినూత్న రీతిలో ప్రదర్శనలు నిర్వహించి సందర్శకులను ఆకట్టుకున్నారు. పాఠశాల తల్లిదండ్రులతో పాటు పలువురు ప్రముఖులు విద్యార్థుల ప్రదర్శనను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె.మణి, ఉపాధ్యాయులు రషీద్, మురళి, నరేష్, ప్రవీణ్, అస్మా, సుమయా, పూనమ్, లావణ్య, కరుణ, మమత, శ్రావణి, శ్వేత, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ, ఆర్థిక, సామాజిక, రంగాలలో సమానత్వం కల్పించాలి

**– మల్లు లక్ష్మి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 07(తీన్మార్ న్యూస్): మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో సమానత్వం కల్పించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు యుటిఎఫ్ ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐద్వా ఆధ్వర్యంలో పాలపోయిన వరలక్ష్మి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, స్త్రీ విముక్తి కొరకు జరిగే పోరాటాలకు స్ఫూర్తినిచ్చే రోజు మార్చ్ 8 అని అన్నారు. న్యూయర్ నగరంలో కుట్టు మిషన్ లో పనిచేసే శ్రామిక మహిళలు ఎనిమిది గంటల పని దినం కావాలి, అని పని ప్రదేశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, శ్రమకు తగ్గ వేతనం కావాలని, ఓటు హక్కు కావాలని, రక్తతర్పణం చేసి హక్కులు సాధించుకున్నారు. వారి త్యాగాలు వెలకట్టలేనిది అన్నారు. మహిళలు అన్ని రంగాలలో విద్యా, వైద్యంలో క్రీడాలలో శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుకు పోతున్న మహిళల పట్ల వివక్షత, అసమానత లైంగిక వేధింపులు



పెరుగుతున్నాయి అని ఆవేదన చెందారు. లింగ సమానత్వ సూచిలో 146 దేశాలకు గాను 127 స్థానంలో మన దేశం ఉందని ఆవేదన చెందారు. సాధించుకున్న హక్కులు నిర్వీర్యం అవుతున్నాయి. మహిళల హక్కులు పరిరక్షించబడాలంటే నిర్ణయ అధికారంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. మహిళలకు పని, మహిళలకు భద్రత కల్పించాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. వాటిని కల్పించే వరకు మహిళలందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మహిళపై హింస, లైంగిక వేధింపులు అనేక రూపంలో జరుగుతున్నాయి. వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి అన్నారు. మహిళలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండా అనురాధ, జిట్ట సరోజ, తుమ్మల పద్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగ మణి, జిల్లా సహాయ కార్యదర్శి భూతమ అరుణకుమారి, జిల్లా సహాయ కార్యదర్శి కారంపొడి ధనలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు చనబోయిన సైదమ్మ, ఎస్.కె సుల్తానా, గొల్ల వెంకటమ్మ, ఊర్మిళ, అరుణ, కృష్ణవేణి, ఇందిరా, లీగల్ సెల్ వర్ణ, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళల అభివృద్ధి చెందాలి



**– ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ ప్రదీప్ పిలుపు**

రామన్నపేట, మార్చి 07(తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ప్రదీప్ అడిషనల్ జూనియర్స్ సివిల్ జడ్జి ఎస్.చందన పాల్గొని మాట్లాడుతూ మహిళలు విద్య, వైద్యం లాంటి రంగాలలో అభివృద్ధి చెందాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహిళా




దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ యాపాల కృష్ణారెడ్డి బార అసోసియేషన్ ప్రెసిడెంట్ శోభన్ బాబు, ఉయ్యాల హనుమంతు, డేవిడ్, జగత్, మామిడి వెంకట్ రెడ్డి, లింగయ్య, దినేష్, యాదయ్య, శ్రవణ్ కుమార్, సత్తయ్య సూపర్డెంట్స్, గంగా భవాణి, మధులిక, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం

**అపరిచిత వ్యక్తులకు ఓటీపీ చెప్పి మోసపోవద్దు మారపెల్లి క్రాంతికుమార్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్**



శాయంపేట మార్చి 07,(తీన్మార్ న్యూస్): శాయంపేట మండల పరిధిలో ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్ బి ఐ), సహకారంతో వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ (విడ్స్), ఆధ్వర్యంలో ఆర్థిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారపల్లి క్రాంతికుమార్ కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం ఆన్లైన్ తోనే ముడిపడి ఉంది, ఈ క్రమంలోనే సైబర్ నేరగాళ్లు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను టార్గెట్ చేస్తూ మీరు బహుమతులు గెలుచుకున్నారని మోసపూరితమైన ఫోన్లు చేస్తూ వారి ఫోన్ లకు ఒక మెసేజ్ ని పంపించి ఆ మెసేజ్ ని (ఓ టీ పి) ని మాకు చెప్పినట్లయితే బహుమతిని ఇంటికి పంపిస్తామని మోసం చేస్తున్నారు, ఒకవేళ వాళ్ల మోసపూరితమైన మాటలకు నమ్మి మన దగ్గర ఉన్న ఓటీపీని వారికి చెప్పినట్లయితే మన ఖాతా మొత్తం ఖాళీ అయిపోతుందని అన్నారు, అదేవిధంగా ప్రస్తుత సమాజంలో బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ లు చేయించుకోవాలని అన్నారు, ఇందులో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్, లాంటి ఇన్సూరెన్స్ చేసుకున్నట్లయితే మన కుటుంబానికి భరోసా ఇచ్చిన వారం అవుతామని ఈ సందర్భంగా అన్నారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని సంప్రదించవలసిన నెంబర్ 7288037313. ఈకార్యక్రమంలో మారేపల్లి విజయ్, కౌన్సిలర్ 2, గ్రామ పెద్దలు రవి పాల్, కృష్ణారెడ్డి, రామ్మూర్తి, సామెల్, స్వామి, మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



పెబ్బేరు, మార్చి 07(తీన్మార్ న్యూస్): ప్రాథమిక పాఠశాల రంగాపూర్ లో ఈరోజు 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి పాఠశాల నిర్వహణను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆ తరువాత నిర్వహించుకున్న సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీ జయ రాములు మండల విద్యాశాఖ అధికారి విశిష్ట అతిథులుగా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి, శ్రీ విజయకుమార్, హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా నరేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారిగా సంజీవ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా వేదాంజలి అను విద్యార్థులు బాధ్యతలు నిర్వహించారు. బోధనలో మంచి ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు చాత్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్ని ఇబ్బందులైనా నిజాం షుగర్స్‌ని పునరుద్ధరిస్తాం

**– విలువ ఆధారిత పరిశ్రమగా తీర్చిదిద్దుతాం : ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**– ముత్యంపేట ఫ్యాక్టరీని సందర్శించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**

**– చెరుకు రైతులతో ముఖాముఖి**



జగిత్యాల టౌన్ / మల్లాపూర్: తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రధానాంశంగా పేర్కొన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణను ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చేపడుతాం. ఈ ఫ్యాక్టరీని విలువ ఆధారిత పరిశ్రమగా తీర్చిదిద్దుతాం. గత బీఆర్ఎస్ పాలకులు చెరుకు రైతులను నిర్లక్ష్యం చేసి వారిని నష్టాలపాలు చేశారు' అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే సహా జిల్లా కలెక్టర్, అధికార బృందంతో కలిసి మంత్రి బుధవారం జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని సందర్శించారు. ఫ్యాక్టరీ పునరుద్ధరించే వరకూ గడ్డం తీయకుండా, చెప్పులు ధరించకుండా 9 నెలలుగా దీక్ష చేపట్టిన చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డిని కలిశారు. ఆయనకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. అనంతరం మల్లాపూర్‌లో చెరుకు రైతులతో ముఖాముఖి, జగిత్యాల జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సూచన మేరకు ఇక్కడి ప్రజల కష్టాలను అర్థం చేసుకుని ఈ ఫ్యాక్టరీ పునరుద్ధరణ అంశాన్ని మానిఫెస్టోలో చేర్చామని తెలిపారు. ఫ్యాక్టరీని పూర్తి స్థాయిలో అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఒక కమిటీని వేసిందని, చెరుకు రైతులు, అధికారులతో చర్చించామని తెలిపారు. సమస్యను అధిగమించేందుకు నిజాం షుగర్ ఫ్యాక్టరీని నడిపిన యాజమాన్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చెరుకు రైతులను, అధికారులను లెక్క చేయకుండా నష్టపర్చిందని విమర్శించారు. ఆ ప్రభుత్వ నిర్వాకం వల్లే రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సింగరావు, ఆ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మసకబారుతున్న కేసీఆర్ ప్రాభవం...

# తాజా బీఎస్పీ పొత్తుతో ఆసక్తికర చర్చ!!



తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారాన్ని కొనసాగించి, ఒక వెలుగు వెలిగిన బీఆర్ఎస్ పార్టీ ప్రాభవం మసకబారుతోందా? దేశ రాజకీయాలు చేస్తామని చెప్పి దేశ్ కి నేత అని పిలిపించుకున్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను చేయలేకపోతున్నారా?

ఒకప్పుడు ఏఎస్పీ లేదు బిఎస్పి లేదు అంటూ మాట్లాడిన కెసిఆర్ లోక్సభ ఎన్నికలకు ముందు పెట్టుకున్న పొత్తు బీఆర్ఎస్ పార్టీ స్థాయిని మరింత కిందికి నెట్టిందా? అంటే అవును అనే అంటున్నారు తెలంగాణవాసులు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ అధికారంలో ఉన్న సమయంలో ఏ పార్టీని పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇక bsp ని, ఆ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఆయన గుర్తించింది లేదు. ఒకానొక సందర్భంలో ఏ ఎస్ పి.. బిఎస్పినా.. ఏదీ లేదు అది కూడా ఒక పార్టీ నేనా? ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. ఆయనెవరు ఎట్లా ఉంటాడు? అని ప్రశ్నిం చారు కేసీఆర్. రాజకీయాల్లో ఆయారాం గయారాంలు చాలామంది వచ్చి పోతుంటారు అని గత ఎన్నికలకు ముందు వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్, ఇప్పుడు అదే బిఎస్పి తో పొత్తు పెట్టుకున్నారు. ప్రవీణ్ కుమార్ ని తిట్టి మూడు నెలలైనా కాకముందే bsp తో పొత్తుకు రెడీ అయ్యారు. దీంతో కేసీఆర్ పని అయిపోయిందని, దేశ్ కి నేత రాష్ట్ర రాజకీయాలు చేయలేకపోతున్నారని, చివరకు బిఎస్పి తో కూడా పొత్తుకు కెసిఆర్ సిద్ధమయ్యారని అనుకుంటున్నారు.

ఈ పొత్తుతో కెసిఆర్ అనవసరంగా పార్టీ ప్రతిష్టను మరింత దిగజార్చుకున్నారని చర్చిస్తున్నారు. బీఎస్పీతో పొత్తు ప్రకటన తర్వాత చాలామంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ లో చేరేందుకు ఉత్సాహం చూపించడం రాజకీయాలలో కేసీఆర్ పని అయిపోయింది అన్న భావనకు ఊతమిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత అధికారాన్ని పోగొట్టుకున్న కేసీఆర్ ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీపై పైచేయి సాధించడానికి ఎంత ప్రయత్నం చేసినా ఇప్పటివరకు అది సాధ్యంకాలేదు.

ఇక లోక్ సభ ఎన్నికలలో అయినా సత్తా చాటి అత్యధిక సీట్లు సాధించాలని, లోక్సభ ఎన్నికల ఫలితాలు మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకొస్తాయని ఆశ పడుతున్నారు కేసీఆర్.ఈ క్రమంలోనే తమతో కలిసి ముందుకు సాగుతామన్న బీఎస్పీతో పొత్తు పెట్టుకున్నారు. కానీ అది ఒక్కసారిగా కెసిఆర్ ఇమేజ్ ను, బీఆర్ఎస్ పార్టీ ప్రాభవాన్ని దెబ్బతీసింది అన్న చర్చ జరుగుతుంది. అసలే బోరుకొచ్చిన కారుపై ఏనుగును ఎక్కించుకుంటే కష్టమే అన్న సెటైర్లు పేలుతున్నాయి.

# ఎస్‌బిఐపై సుప్రీంకోర్టులో ధిక్కార పిటిషన్



న్యూఢిల్లీ :ఎలక్టోరల్ బాండ్స్‌పై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అభ్యర్థనను సవాలు చేస్తూ ఓ ఎన్‌జిఒ సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కార పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు పరిశీలనలోకి తీసుకుంటుందని గురువారం చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ పేర్కొన్నారు. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ (ఎడిఆర్), కామన్ కాజ్‌లు సంయుక్తంగా ఈ పిటిషన్‌ను దాఖలు చేశాయి. సోమవారం (మార్చి 11) ఎస్‌బిఐ దరఖాస్తుతో పాటు కోర్టు ఈ పిటిషన్‌ను కూడా జాబితా చేయాలని న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, చెరుల్ డిసౌజా, నేహారాఠీలు కోర్టును కోరారు. ఏప్రిల్, మేలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు బాండ్ల కొనుగోలు దారుల వివరాలు, రాజకీయ పార్టీలకు అనామకంగా జమచేసిన మొత్తాలను ప్రజలకు వెల్లడించకుండా ఉండేందుకు ఎస్‌బిఐ ఉద్దేశపూర్వకంగా యత్నిస్తోందని ధిక్కార పిటిషన్ పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం 2019 మార్చి 15న సమర్పించిన అఫిడవిట్‌కు విరుద్ధంగా బ్యాంకు తీరు ఉందని తెలిపింది. ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను సమర్పించేందుకు జూన్ 30 వరకు గడువు కావాలని కోరుతూ మార్చి 4న ( డెడ్‌లైన్‌కు రెండు రోజుల ముందు) ఎస్‌బిఐ తొమ్మిది పేజీల అప్లికేషన్‌ను సమర్పించిన సంగతి తెలిసిందే. ఎలక్టోరల్ బాండ్స్ సమాచారం, పత్రాలు బ్యాంకులోని వివిధ శాఖలలో ఉన్నాయని, వాటిని డీకోడ్ చేయడానికి చాలా కష్టమని, ఎక్కువ సమయం పడుతుందని పేర్కొంది.


# అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లస్థలాలిస్తాం

**– హెచ్‌యూజే డైరీ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి**



హైదరాబాద్: రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు లేదా ఇండ్లస్థలాలు ఇస్తామని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో త్వరలోనే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తుందని చెప్పారు. హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే–టీడబ్ల్యూజేఎఫ్) డైరీని బుధవారం మంత్రుల నివాస సముదాయంలో సంఘం నేతలతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌యూజే కార్యవర్గానికి, సభ్యులకు పొంగులేటి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు జర్నలిస్టులు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఇండ్లు, ఇండ్లస్థలాలు, ఇతర జర్నలిస్టుల సమస్యలను హెచ్‌యూజే నేతలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై పొంగులేటి స్పందిస్తూ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. వారి సీనియార్టీని బట్టి కేటగిరీలుగా విభజించి అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ప్రభుత్వం దృష్టిలో అన్ని జర్నలిస్టు సంఘాలు సమానమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యూజే అధ్యక్ష, కార్యదర్శులు బి అరుణ్ కుమార్, బి జగదీశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంధ్ర నవీన్, కోశాధికారి బి రాజశేఖర్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి రాధిక, కార్యదర్శి ఈ చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు రామకృష్ణ, హెచ్‌యూజే ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగవాణి, ఉపాధ్యక్షులు బి దామోదర్, ఎం రమేష్, జి వీరేష్, జాయింట్ సెక్రెటరీ ఎ ప్రశాంత్, కార్యవర్గ సభ్యులు పి విజయ తదితరులు పాల్గొన్నారు.

# సవాల్ విసిరితే.. దేనికైనా సిద్ధమే: రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ:భారత్– చైనా సరిహద్దు వివాదం నేపథ్యంలో డ్రాగన్ కంట్రీకి గట్టి వార్నింగ్ ఇచ్చారు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ . భారత్ ఇప్పటి వరకు ఏ దేశంపై దాడి చేయలేదని తెలిపిన కేంద్ర మంత్రి.. ఏ ప్రాంతాన్ని కూడా ఆక్రమించుకోలేదని పేర్కొన్నారు. అదే ఒకవేళ ఏ దేశమైన భారత్‌కు సవాల్ విసిరితే.. తాము ధీటైన సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. చైనా సరిహద్దులో కొంతకాలంగా ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో రక్షణమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఈ మేరకు ఓ జాతీయ మీడియా నిర్వహించిన 'ఢిఫెన్స్ సమ్మిట్'లో గురువారం రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల కాలంలో భారత రక్షణ రంగంలో చోటుచేసుకున్న మార్పులను, అభివృద్ధి వంటి అంశాలపై సైతం చర్చించారు. భూమి, గగనతలం, సముద్రం నుంచి ఎవరైనా భారత్‌పై దాడికి దిగితే తమ బలగాలు ధీటుగా బదులిస్తాయని హెచ్చరించారు.

తాము ఏ దేశంపైనా దాడి చేయలేదని.. ఎవరి భూభాగాన్ని అంగుళం కూడా ఆక్రమించలేదన్నారు. కానీ, ఎవరైనా తమపై కన్నెత్తి చూస్తే, తప్పించుకునే పరిస్థితి లేదన్నారు. భారత్‌పై దాడి చేసేందుకు ప్రయత్నిస్తే తగిన సమాధానం చెప్పగలిగే స్థితిలో ఉన్నామని చెప్పారు.

2014లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, రక్షణ రంగానికి తాము ప్రాధాన్యత పెంచామని కేంద్రమంత్రి తెలిపారు. ముఖ్యంగా రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను (స్వయంశక్తి) ప్రోత్సహించామని, స్వదేశీ ఉత్పత్తితోపాటు రక్షణ పరికారల ఎగుమతి, సైనిక ఆధునికీకరణపై దృష్టి సారించామని చెప్పారు.దీని వల్ల భారతదేశ రక్షణ వ్యవస్థ మరింత పటిష్టమైందని పేర్కొన్నారు.

# ఏసీబీ ప్రతిష్టను పెంచుదాం

**– అధికారులకు డీజీ ఆనంద్ పిలుపు**




రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ ప్రతిష్టను మరింతగా పెంచేలా చిత్తశుద్ధితో కృషి సాగించాలని ఆ విభాగం డైరెక్టర్ జనరల్ (డీజీ) సి.వి ఆనంద్ తమ అధికారులకు పిలుపునిచ్చారు. ఏసీబీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీ అధికారులకు ప్రకటించిన వివిధ సేవా పతకాలను ఆయన ప్రదానం చేశారు. అలాగే, ఏసీబీలో పని చేస్తూ పదవీ విరమణ చేసిన కొందరు అధికారులు, సిబ్బందికి ఆయన సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. అవినీతికి పాల్పడే అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా ఏసీబీ చర్యలుండాలని అన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వాధికారులు నీతి, నిజాయితితో పని చేసి ప్రజలకు సేవ చేస్తారనే ఆకాంక్షతో ప్రజలుంటారనీ, వారి ఆశలను వమ్ము చేసే అవినీతి అధికారులకు చెక్ పెట్టే విధంగా ఏసీబీ అధికారులు వ్యవహరించాలని ఆయన తెలిపారు. అలాగే, విధి నిర్వహణలో క్రమశిక్షణగా వ్యవహరిస్తూ గోప్యతను పాటించాలని సూచించారు. పట్టుబడ్డ అవినీతి అధికారులకు కోర్టులలో శిక్షలు తప్పనిసరిగా పడేలా ఆధారాలను సేకరించటంలోనూ ఏసీబీ అధికారులు ఏమాత్రమూ నిర్లక్ష్యం వహించరాదని ఆయన స్పష్టం చేశారు.

# 'ఆర్టికల్ 370'పై కాంగ్రెస్ తప్పుదోవ పట్టిస్తోంది

**ప్రధాని మోదీ**



శ్రీనగర్: ఆర్టికల్ 370 రద్దు అనంతరం జమ్మూ–కశ్మీర్ స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తద్వారా అభివృద్ధిలో ఈ ప్రాంతం సరికొత్త శిఖరాలను తాకుతోందని చెప్పారు. 'ఆర్టికల్ 370' రద్దు అనంతరం తొలిసారి కశ్మీర్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. బక్షీ స్టేడియంలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. 'ఆర్టికల్ 370'పై ఒక్క జమ్మూ–కశ్మీర్‌నే కాదు, యావత్ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ చాలా కాలంగా తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు.

అంతకుముందు స్థానికంగా రూ.6400 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ ప్రాంతాన్ని దేశానికి కిరీటంగా అభివర్ణిస్తూ.. రైతుల సాధికారత, పర్యటక అవకాశాలు వికసిత జమ్మూ–కశ్మీర్ నిర్మాణానికి బాటలు వేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులకు ముందస్తుగా మహాశివరాత్రి, రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. మోదీ పర్యటనను పురస్కరించుకుని కశ్మీర్ లోయలో ఇప్పటికే హైఅలర్ట్ ప్రకటించారు. స్థానికంగా భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు.. వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు.

# సందేశ్‌ఖాలీ మహిళలతో కలిసి మమతా ర్యాలీ.. మోదీపై విమర్శలు



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ మహిళలతో కలిసి కోల్‌కతాలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. టీఎంసీ నేతల లైంగిక దాడుల ఆరోపణలతో రగులుతున్న సందేశ్‌ఖాలీ దీవికి చెందిన మహిళలు కూడా ఇందులో పాల్గొన్నారు. 'మహిళల హక్కులు, మా నిబద్ధత' అన్న నినాదంతో సాగిన ఈ ర్యాలీలో బీజేపీతోపాటు ప్రధాని మోదీని మమతా బెనర్జీ విమర్శించారు. బెంగాల్‌లో మహిళలను హింసిస్తున్నట్లు బీజేపీ నేతలు ఆరోపించడాన్ని ఖండించారు. బెంగాల్‌లోనే మహిళలు అత్యంత సురక్షితమని, దీనిని తాను నిరూపించగలనని సవాల్ చేశారు. కాగా, ప్రధాని మోదీ పేరు ప్రస్తావించకుండా పరోక్షంగా ఆయనపై మమతా బెనర్జీ మండిపడ్డారు. 'మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు, హత్రాస్‌లో ఒక మహిళపై అత్యాచారం చేసి, ఆమె మృతదేహాన్ని బలవంతంగా దహనం చేసినప్పుడు, ఆయన (మోదీ) ఎక్కడ ఉన్నారు?' అని ప్రశ్నించారు. బిల్కిస్ (బానో)ను మీరు మరిచిపోయారా? అని నిలదీశారు. మరోవైపు కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అభిజిత్ గంగోపాధ్యాయ బీజేపీలో చేరడంపై మమతా బెనర్జీ స్పందించారు. 'ఒక బీజేపీ బాబు గద్దె మీద కూర్చున్నాడు. ఆయన ఇప్పుడు బీజేపీలో చేరాడు. మీరు వారి నుంచి న్యాయం ఎలా ఆశిస్తారు?' అని ఎద్దేవా చేశారు. కాగా, మార్చి 8న శివరాత్రితోపాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో ఒక రోజు ముందుగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# గురుకుల డిగ్రీ లెక్చరర్ గా వీణ అపాయింట్ మెంట్ ఆర్డర్

**– తీసుకున్న వీనకు దనూర యువకుల సన్మానం**

**– వీణను అభినందించిన గ్రామస్థులు**



టేక్మాల్, మార్చి 07(తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా, టేక్మాల్ మండలం దనూర గ్రామానికి చెందిన అతినారం వీణ గురుకుల ఫలితాలలో డిగ్రీ లెక్చరర్ (కామర్స్) గా ఎన్నికయ్యారు. వీన డిగ్రీ లెక్చరర్ గా అపాయింట్మెంట్ ఆర్డర్ తీసుకున్న సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించారు. ఆమెకు యువకులు మిఠాయిలు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో యువకులు ఎల్లంపల్లి రాజు, వాసు, శ్రీనివాస్, సిద్దు, మల్లేశం, బిక్షపతి, ప్రసాద్, రమేష్, వెంకటేశం, దత్తు, అశోక్, పండు, గౌతమ్, సన్ని, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# కారులో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు.. కాలిబూడిదైన వాహనం

హైదరాబాద్ : కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేడంతో కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామ శివారులో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లాకు చెందిన భక్తులు వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్తున్న సమయంలో పోసానిపేట శివారులోకి రాగానే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన కారులోని ప్రయాణికులు వెంటనే దిగిపోయి ప్రాణాలు కాపాడుకున్నారు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా దగ్ధమైంది. ఎలాంటి ప్రాణ నష్టం జరుగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# బెంగళూరులో వాటర్ ట్యాంకర్ల నిలువు దోపిడీ..! అల్లాడిపోతున్న ప్రజలు

కర్ణాటక రాజధాని బెంగళూరు లో తాగునీటి సంక్షోభం తీవ్రస్థాయికి చేరుకుంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో బోర్‌వెల్స్ ఎండిపోవడంతో తీవ్రమైన నీటి సంక్షోభం నెలకొంది.

మార్చిలోనే నీటి కష్టాలు మొదలవడంతో నగర వాసులు అల్లాడిపోతున్నారు. కనీస అవసరమైన నీటి కోసం స్థానికులు వాటర్ ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు. దీంతో ఇదే అదునుగా కొందరు సొమ్ము చేసుకుంటూ నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. అనేక ప్రైవేటు వాటర్ ట్యాంకర్లు నీటి పంపిణీ కోసం నివాసితుల నుంచి విపరీతంగా ఛార్జ్ చేస్తున్నారు. గతంలో రూ.600 ఉన్న నీటి ట్యాంకర్ ధరను అమాంతం రూ.2వేలకు పెంచేశారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రూ.3వేలు కూడా వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ వాటర్ ట్యాంకర్స్ దోపిడితో సామాన్యులు బేంబేలెత్తిపోతున్నారు.

ఈ నేపథ్యంలోనే ట్యాంకర్ల దోపిడీకి చెక్‌పెట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ట్యాంకర్లకు కచ్చితమైన ధరను నిర్ణయించింది. బెంగళూరు నగరానికి నీటిని సరఫరా చేసేందుకు దాదాపు 200 ప్రైవేటు ట్యాంకర్లను కాంట్రాక్ట్ ప్రాతిపదికను నియమించింది. బీఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (బెంగళూర్ నీటి సరఫరా,




సీవరేజ్ బోర్డ్) విజ్ఞప్తి మేరకు బెంగళూరు నగర జిల్లా కలెక్టర్ ట్యాంకర్ రేట్లను ప్రామాణికం చేశారు.

ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ ఆపరేటర్లు రవాణా చేసే నీటి పరిణామం, ప్రయాణించిన దూరం ఆధారంగా ధరలను నిర్ణయించారు. కొత్త నిబంధనల ప్రకారం.. 5 కిలోమీటర్ల పరిధి దూరానికి 6 వేల లీటర్ల నీటి ట్యాంకర్ ధర రూ.600గా నిర్ణయించారు. అదేవిధంగా 8 వేల లీటర్ల ట్యాంకర్‌కు రూ.700, 12,000 లీటర్ల ట్యాంకర్ ధర రూ.1,000గా నిర్ణయించారు. 5 కిలోమీటర్ల మించి ప్రయాణిస్తే దూరానికి అనుగుణంగా రేట్లు పెరుగతూ వస్తాయి.

# శ్రీనగర్‌లో మోదీ.. దూరం నుంచే శంకరాచార్య కొండను చూస్తూ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం శ్రీనగర్‌లో పర్యటిస్తున్నారు. 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత ప్రధాని మోదీ కశ్మీర్ లోయలో పర్యటించడం ఇదే తొలిసారి.

ఈ పర్యటనలో భాగంగా రూ.6400 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్ట్‌లను మోదీ ప్రారంభించనున్నారు.

పర్యటనలో భాగంగా శ్రీనగర్ చేరుకోగానే శంకరాచార్య కొండ ను మోదీ దర్శించుకున్నారు. అక్కడి కొండపై ఉన్న శంకరాచార్య ఆలయాన్ని దూరం నుంచి చూస్తూ నమస్కరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను కూడా ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. దూరం నుంచే ఈ కొండపై ఉన్న శంకరాచార్య ఆలయాన్ని చూసే అవకాశం లభించిందంటూ మోదీ తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

మరోవైపు ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా



ఏర్పాట్లు చేశారు. డ్రోన్లు, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. మోదీ పాల్గొనే సభ వేదిక 2 కిలోమీటర్ల పరిధిలో పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. జీలం నది, దాల్ సరస్సులో మెరైన్ కమాండోలను మోహరించారు.

# తెలంగాణలో మార్చి 15 నుంచి ఒంటి పూట బడులు..

వేసవి కాలం రాగానే పిల్లలు ఒంటి పూట బడుల కోసం వేయిట్ చేస్తూ ఉంటారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఒంటి పూట బడులపై కీలక నిర్ణయం తీసుకుంది. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మార్చి 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 15 నుంచి అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో ఒంటి పూట బడులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

ఈ ఒంటి పూట బడులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు వరకు నిర్వహించాలని పేర్కొంది. మధ్యాహ్న భోజనం పెట్టిన అనంతరం ఇళ్లకు పంపించాలని సూచించింది. పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించి ఎస్ఎస్సీ బోర్డు హాల్ టికెట్లు విడుదల చేసింది.

ఈ పదో తరగతి పరీక్షలు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నారు. పదో తరగతి పరీక్షల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ




పరీక్షల కోసం 2,700 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణలో ప్రస్తుతం ఇంటర్ పరీక్షలు జరుగుతోన్నాయి. ఇంటర్ పరీక్షల తర్వాత పదో తరగతి పరీక్షలు ఆ తర్వాత 6, 7,8, 9 పరీక్షలు నిర్వహించి పాఠశాలలకు సెలవులు ఇవ్వనున్నారు. అటు ఏపీలో మార్చి 18 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పదో తరగతి సంబంధించి హాల్ టికెట్లను వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు.

# కేరళ బడిలో తొలి రోబో టీచర్ !

## మూడు భాషల్లో ముచ్చటించే ఉపాధ్యాయురాలు

త్రివేంద్రం : తొలి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపాధ్యాయురాలు ఐరిస్ త్రివేంద్రంలోని కేటీసీటీ హయ్యర్ సెకండరీ పాఠశాలలో విద్యా బోధన ప్రారంభించింది. ఈ రోబోను మేకర్‌ల్యాబ్స్ ఎడ్యుటెక్ ప్రయివేట్ లిమిటెడ్ అభివృద్ధి చేసింది. దేశంలో ఏఐ పరిజ్ఞానానికి ప్రాధాన్యత పెరుగుతున్న తరుణంలో కేరళలోని ఈ పాఠశాల దాని ప్రయోజనాలను అందిపుచ్చుకొని చరిత్ర సృష్టించింది. ఏఐ టీచర్ ఐరిస్ విద్యార్థులతో కనీసం మూడు భాషల్లో ముచ్చటించగలదు. క్లిష్టతరమైన ప్రశ్నలకు సమాధానం చెప్పగలదు. గాత్ర సహకారం అందించగలదు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యను అభ్యసించడంలో విద్యార్థులను భాగస్వాములను చేయగలదు. తోటి వారి సాయం అవసరం లేకుండానే విద్యార్థులు నైపుణ్యాన్ని సంపాదించేలా వారి సామర్థ్యాన్ని పెంచగలదు. వారు స్వేచ్ఛగా, సులభంగా విద్యను అభ్యసించేలా చేయగలదు. ఐరిస్ టీచర్ వీడియోను మేకర్‌ల్యాబ్స్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో షేర్ చేసింది. ఆ వీడియో ఇప్పటికే నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది.



'ప్రతి విద్యార్థి అవసరాలు, ప్రాధాన్యతలను ఐరిస్ గుర్తిస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా సమర్థవంతంగా పాఠాలు బోధించేలా విద్యావంతులను తీర్చిదిద్దుతుంది' అని మేకర్‌ల్యాబ్స్ ఆ పోస్ట్‌లో తెలిపింది.

# పాడి రైతుల బిల్లులు చెల్లించండి

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, ఉపాధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి డిమాండ్**

**- విజయ డెయిరీ కార్యాలయం ముందు ధర్నా**


ఓయూ: పాడి రైతులకు విజయ డెయిరీ పెండింగ్ పెట్టిన బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలు చెల్లించాలని, లీటర్‌కు రూ.5 ఇన్సెంటివ్ ఇవ్వాలని, సబ్సిడీపై దాణా సరఫరా చేయాలని కోరారు. సబ్సిడీపై పశువులను సరఫరా చేయాలని, రైతులకు, పశువులకు బీమా సౌకర్యం కల్పించాలని, విద్యుత్ అధికారులు ఫైన్‌లు వేయడాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ రైతు సంఘం, విజయ డెయిరీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లాలాపేటలోని విజయ డెయిరీ భవన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.సాగర్, నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పాడి రైతులకు ప్రతి 15 రోజులకోసారి పాల బిల్లులు చెల్లించాలని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీఐపీ కమిటీలు వేయాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యలో వివిధ జిల్లాల్లో విద్యుత్ అధికారులు డెయిరీ ఫామ్‌ల యజమానులపై జరిమానాలు వేస్తున్నారని, బావుల వద్ద పశువులను పెంచుకుంటే.. బావిలోని నీళ్లు పశువులు తాగినా ఫైన్ వేస్తామనడంపై ఆవేదన వ్యక్తం చేశారు. పాడిరైతులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు, ప్రభుత్వానికి డెయిరీ ఎండీ లెటర్ రాయాలని కోరారు. లీటర్ పాలకు రూ.4 ఇన్సెంటివ్ మూడు సంవత్సరాల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కొత్త ప్రభుత్వం ఎన్నికల ముందు పాడి రైతులకు లీటర్‌కు రూ.5 ఇన్సెంటివ్ ఇస్తానని హామీనిచ్చిందని.. దాన్ని వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. పాడి పశువులకు ఇన్సూరెన్స్ పథకం ప్రవేశ పెట్టాలని, పాడిరైతులకు గడ్డి కటర్ మిషన్, పాలు పిండే మిషన్, దాణా 50 శాతం సబ్సిడీతో సరఫరా చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ పరిరక్షణ సమితి నాయకులు సాదం రమేష్, ఉప్పలయ్య, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దర్శి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల జంగయ్య, రాష్ట్ర నాయకులు టి.కిషోర్, రాష్ట్ర కో కన్వీనర్ విరమల్ల రాజయ్య, సునీల్, కోటగిరి నాగేశ్వరరావు, పెంట రమేష్, రాజేష్, జిల్లాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్టికల్ 370 పేరుతో దేశాన్ని కాంగ్రెస్ తప్పుదోవపట్టించింది: ప్రధాని మోదీ

శ్రీనగర్: ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ శ్రీనగర్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఆంక్షల నుంచి స్వేచ్ఛ దొరికిందన్నారు.

ఎన్నో దశాబ్దాలుగా రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌తో పాటు మిత్రపక్ష పార్టీలు 370 ఆర్టికల్ పేరుతో జమ్మూకశ్మీర్ ప్రజల్ని, దేశాన్ని తప్పుదోవ పట్టించాయని ఆయన ఆరోపించారు. ఆర్టికల్ 370 నుంచి జమ్మూకశ్మీర్ లబ్ధి పొందిందా, లేదా కొన్ని రాజకీయ కుటుంబాలు మాత్రమే లాభపడ్డాయా అని ఆయన ప్రశ్నించారు. తమను తప్పుదోవ పట్టించారన్న విషయాన్ని జమ్మూకశ్మీర్ ప్రజలు ఆలస్యంగా గ్రహించారని మోదీ పేర్కొన్నారు. కొన్ని కుటుంబాల లబ్ధి కోసమే జమ్మూకశ్మీర్‌ను సంకెళ్లలో వేసేశారన్నారు. ఇవాళ జమ్మూకశ్మీర్‌లో 370 లేదు అని, దీని వల్ల ఆ రాష్ట్ర యువత ప్రతిభకు గౌరవం దక్కుతోందని, ఫలితంగా కొత్త అవకాశాలు వస్తున్నట్లు మోదీ చెప్పారు.



సమాన హక్కులు, సమాన అవకాశాలు లభిస్తున్నాయన్నారు.

# బీజేపీలో చేరిన మాజీ జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్

పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు కీలక తీర్పులు వెలువరించి 'ప్రజల న్యాయమూర్తి'గా పేరు పొందిన కలకత్తా హైకోర్టు జడ్జి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ తన పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ఆయన తాజాగా భారతీయ జనతా పార్టీ లో చేరారు. గురువారం ఉదయం కోల్‌కతాలోని సాల్ట్ లేక్ ప్రాంతంలోగల బీజేపీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ బీజేపీ కండువా కప్పి అభిజిత్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన అనంతరం అభిజిత్ మీడియాతో మాట్లాడారు. కొత్త రంగంలోకి అడుగుపెట్టినట్లు తెలిపారు. బీజేపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. పార్టీలో ఓ సైనికుడిగా పనిచేస్తా అన్నారు. అవినీతి టీఎంసీ పాలనను రాష్ట్రం నుంచి తరిమికొట్టడమే తమ ప్రధాన లక్ష్యం అని ఈ సందర్భంగా అభిజిత్ వ్యాఖ్యానించారు.

కాగా, గంగోపాధ్యాయ్ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. బెంగాల్‌లోని తామ్‌లుక్ నియోజకవర్గం నుంచి



ఆయన బీజేపీ టికెట్‌పై పోటీ చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తామ్‌లుక్ స్థానంలో సాధారణగా తృణమూల్ కాంగ్రెస్ ఆధిపత్యం ఎక్కువగా ఉంటుంది. 2009 నుంచి 2016 వరకు ఆ స్థానం నుంచి సువేందు అధికారి గెలిచారు. ఆ సమయంలో ఆయన్ను సీఎం మమతాకు రైట్‌హ్యాండ్‌గా భావించారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు తీపి కబురు చెప్పిన సీఎం జగన్..

సీఎం జగన్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు శుభవార్త చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనిచ్చిన మాట ప్రకారం వైద్య ఆరోగ్య శాఖలో అర్హులైన కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ ఇచ్చింది.

క్రమబద్ధీకరణ కోసం గైడ్ లైన్స్ కూడా విడుదల చేశారు. దీని ప్రకారం వైద్య ఆరోగ్య శాఖలో 2014 ఏప్రిల్ ఒకటి నాటికి కాంట్రాక్ట్ ఉద్యోగులగా పనిచేస్తున్నవారు క్రమబద్ధీకరణకు అర్హత పొందుతారు. ఇలా అర్హులైన 2146 మందిని క్రమబద్ధీకరిస్తూ వైద్య శాఖ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. క్రమబద్ధీకరించిన వారిలో పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ ఫేర్ విభాగంలో 2025 మంది వైద్య సిబ్బంది, డిఎంఈ పరిధిలో 62, కుటుంబ సంక్షేమ శాఖలో 55 మంది, ఆయుష్, యునానీ విభాగాలలో నలుగురు ఉద్యోగులు ఉన్నారు. సీఎం జగన్ పాదయాత్ర సందర్భంగా క్రాంటాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. సీఎం జగన్ ఉమెన్స్ డేకు ముందు రోజు మహిళలకు ఆర్థిక సాయం చేశారు. 58 నెలల పరిపాలనలో అక్క చెల్లెమ్మల అభివృద్ధే లక్ష్యంగా పని చేసినట్లు చెప్పారు. వైఎస్సార్ చేయూత కార్యక్రమంతో ప్రతీ



మహిళకు ఆర్థిక స్వావలంబన చేకూరిందన్నారు. చేయూత నిధుల పంపిణీ 14 రోజుల పాటు కొనసాగుతుందని చెప్పారు. చేయూత ద్వారా అక్కచెల్లెమ్మలకు రూ.75వేలు ఇస్తున్నట్లు ప్రకటించారు.

అమ్మఒడి పథకం ద్వారా 53లక్షల మంది తల్లులకు తమ ప్రభుత్వంగా బాసటగా నిలిచిందని జగన్ అన్నారు. పిల్లల చదువుల కోసం వైసీపీ ప్రభుత్వం భారీగా ఖర్చు పెడుతుందన్నారు. గత ప్రభుత్వం ఇలాంటి పథకాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. మహిళల రక్షణ కోసం దిశా యాప్, దిశా పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు సీఎం గుర్తు చేశారు.

# కేరళలో కొత్త అవతారం ఎత్తిన డబ్బావాలాలు !

## యాప్ ద్వారా ఆర్డర్లు, రూ.60కే భోజనం

తిరువనంతపురం : ముంబయిలో ప్రసిద్ధి చెందిన డబ్బావాలాలు కేరళలో కొత్త అవతారం ఎత్తారు. కేరళలో కుదుంబశ్రీ 'లంచ్ బెల్' ప్రాజెక్టు ప్రారంభం కావడంతో కుదుంబశ్రీ వలంటీర్లు ఫుడ్ డెలివరీ యాప్ అయిన పాకెట్ మార్ట్ ద్వారా ఆఫీసులకు లంచ్ బాక్స్‌లను పంపిణీ చేయడం ఆరంభించారు. ఉదయం 7గంటల వరకు ఆర్డర్లు తీసుకుంటారు.

మధ్యాహ్నం 12గంటల కల్లా లంచ్ బాక్స్‌లు అందచేస్తారు. తిరిగి 2గంటల కల్లా వలంటీర్లు లంచ్ బాక్స్‌లను తీసుకెళ్ళిపోతారు. మూడు స్థాయిల్లో పరిశుభ్రమైన పద్ధతుల్లో కడిగిన తర్వాత మళ్లీ ఆ లంచ్‌బాక్స్‌లను ఉపయోగిస్తారు.

బడ్జెట్ లంచ్ బాక్స్ ఖరీదు రూ.60, ఇందులో అన్నం, సాంబారు, చట్నీ, ఊరగాయ, కేరళ వంటకాలైన పులిస్సెరి, కూట్టుకారి వుంటాయి. ప్రీమియం లంచ్ బాక్స్ ఖరీదు రూ.99. ఇందులో మాంసాహార వంటలు వుంటాయి. తొలి దశలో లంచ్ బెల్ ప్రాజెక్టును తిరువనంతపురంలో సెక్రటేరియల్, అసెంబ్లీ, వికాస్ భవన్, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ఇతర ప్రైవేటు సంస్థల్లో అమలు చేస్తారు.



రాబోయే కాలంలో గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తారు. రెండో దశలో కోచిలో ఈ ప్రాజెక్టును చేపడతారు.

తిరువనంతపురంలోని కెటిడిసి గ్రాండ్ చైత్రమ్ హెూటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేరళ స్థానిక స్వపరిపాలనా సంస్థల శాఖ మంత్రి ఎం.బి.రాజేష్ ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేసిన మహిళలతో కూడిన మొదటి ఫుడ్ డెలివరీ బృందం మొదటి ప్రయాణాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, కుదుంబశ్రీ మహిళల ఆర్థిక సాధికారతకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. కుదుంబశ్రీ మౌలిక లక్ష్యాలపై దృష్టి పెట్టడం ద్వారా కుదుంబశ్రీ సభ్యుల ఆర్థిక సాధికారతతో పాటూ వారి ఆదాయాలు పెంచే చర్యలను అమలు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు.

నైపుణ్యాలు, విశ్వసనీయతకు మారు పేరు కుదుంబశ్రీ అన్నారు. మహిళల ఆదాయాలు పెంచేందుకు ఈ ప్రాజెక్టు కింద వివిధ పథకాలను ప్రారంభించామన్నారు. అగ్రి కియోస్కోలు రసాయనాలు లేని కూరగాయలు, పళ్ళు అందచేస్తాయన్నారు. వృద్ధులైన రోగుల సంరక్షణను చూసేందుకు కె 4 కేర్ స్కీమ్ ఏర్పాటు చేశామన్నారు. రాబోయే ఏడాది కాలంలో మూడు లక్షల మందికి జీవనోపాధి, ఉపాధి అవకాశాలు అందచేసేందుకు కె-లిఫ్ట్ 24 (కుదుంబశ్రీ లైవ్‌లీహుడ్ ఇనీషియేటివ్ ఫర్ (ట్రాన్స్ఫర్మేషన్) ప్రాజెక్టును రూ.430కోట్లతో చేపట్టామన్నారు. మొత్తంగా అన్ని పథకాలు మహిళలకు ఉపాధిని, ఆదాయాలను ఉత్పత్తి చేసేందుకు ఉద్దేశించినవేనన్నారు. ఈ పాకెట్ మార్ట్ యాప్ ద్వారా భోజనాలతో పాటూ ఇతర ఆహార పదార్థాలకు కూడా డిమాండ్ వుందని కుదుంబశ్రీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాఫర్ మాలిక్ తెలిపారు.

# పంత్ తొందరెందుకు.. ఆలస్యమైనా పర్లేదులే..!



భారత స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ పునరాగమనం కోసం అభిమానులు ఆతృతగా ఉన్నారు. అందుకు తగ్గట్టే పంత్ ఐపీఎల్ 17వ సీజన్ తో రీ-ఎంట్రీ ఇచ్చేందుకు ఓ రేంజ్‌లో చెమటోడ్చుతున్నాడు. ఈమధ్యే మోకాలి సర్జరీ నుంచి కోలుకున్న ఈ డాషింగ్ బ్యాటర్ ఫామ్ కోసం నెట్స్‌లో గట్టిగానే ప్రాక్టీస్ చేస్తున్నాడు. అయితే.. పంత్ తొందరపడొద్దని,

కొంచెం ఆలస్యమైనా పూర్తిగా ఫిట్‌గా మారాకే పునరాగమనం చేయాలని మాజీలు అభిప్రాయపడుతున్నారు.

భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప సైతం ఇదే అంటున్నాడు. 'ఏడాదిన్నరకు పైగా ఆటకు దూరం కావడం ఏ ఆటగాడికైనా కష్టమే. పంత్ ఎంత త్వరగా కోలుకున్నాడనేది అతడి ఫిట్‌నెస్‌పై ఆధారపడింది. చాలా రోజులకు పంత్ నెట్స్‌లో కనపడడం చాలా బాగుంది. అతడు బంతిని బలంగా బాదుతున్నాడు. వికెట్ కీపింగ్ కూడా ప్రాక్టీస్ చేస్తున్నాడు. అయితే.. పంత్ తన పునరాగమనం కోసం తొందరపడొద్దు' అని ఊతప్ప తెలిపాడు.

# ఐపీఎల్‌కు ఆర్సీబీ స్టార్ వీడ్కోలు.. ఇదే ఆఖరి సీజనా..?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ మరో 15 రోజుల్లో షురూ కానుంది. ఈ ఏడాది సీఎస్కే కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్‌కు గుడ్ బై చెప్పుతాడనే వార్తలు వినిపిస్తున్నాయి.

ధోనీతో పాటు మరో భారత స్టార్ ఆటగాడు దినేశ్ కార్తీక్ కూడా గ్‌కు ఈ టీ20 లీగ్‌కు వీడ్కోలు పలుకనున్నాడు. ఐపీఎల్ ప్రారంభ సీజన్ నుంచి ఆడతున్న కార్తీక్ 17వ సీజన్‌తో ఈ టోర్నీ నుంచి వైదొలగనున్నాడని సమాచారం. ప్రస్తుతం అతడు రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. భారత జట్టు తరఫున కొన్ని మ్యాచులే ఆడిన కార్తిక్ ఐపీఎల్ 15వ సీజన్ ప్రదర్శనతో మళ్లీ జట్టులోకి వచ్చాడు. అయితే.. టీ20 వరల్డ్ కప్‌లో తీవ్రంగా నిరాశపరిచాడు. ఆ తర్వాత ఐపీఎల్ 16వ సీజన్‌లోనూ కార్తీక్ దారుణంగా విఫలమయ్యాడు. అనుభవజ్ఞుడైన ఈ స్టార్ ఆటగాడు ఏడో స్థానంలో కీలక పరుగులు చేస్తాడనకుంటే ఒక్క మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడలేదు. 13 మ్యాచుల్లో 11.67 సగటుతో 140 రన్స్ కొట్టాడంతే. కోహ్లీ, డూప్లెసిస్, మ్యాక్స్‌వెల్‌లు మాత్రమే ఆడడంతో ఆర్సీబీ ప్లే ఆఫ్స్ చేరలేకపోయింది.

దినేశ్ కార్తీక్

మూడో ఆటగాడిగా రికార్డు

ఐపీఎల్ అరంగేట్రం సీజన్ 2008 నుంచి ప్రతిసీజన్ ఆడిన ఏడో ప్లేయర్‌గా కార్తిక్ రికార్డు నెలకొల్పాడు. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ 250 , రోహిత్ శర్మ 243 మ్యాచ్‌లు ఆడగా.. కార్తీక్ 242 మ్యాచ్‌లతో మూడో స్థానంలో నిలిచాడు.

అంతేకాదు ధోనీ తర్వాత ఎక్కువ మందిని ఔట్ చేసిన వికెట్ కీపర్ కార్తిక్. ధోనీ 180 మందిని ఔట్ చేయగా.. కార్తీక్ ఖాతాలో 169 డిస్మిసల్స్ ఉన్నాయి. వికెట్ కీపర్ అయిన ఈ రైట్‌హ్యాండర్ ఢిల్లీ, కోల్‌కతా జట్లకు కెప్టెన్‌గానూ వ్యవహరించాడు. కార్తీక్ ఖాతాలో 4,516 పరుగులు ఉన్నాయి. ఒక ఆటగాడిగా విఫలమైనా కార్తీక్ కామెంటేటర్‌గా విజయవంతమయ్యాడు.

## జాతీయ ర్యాపిడ్ చెస్ టోర్నీ..

# తెలంగాణ ప్లేయర్ రిత్విక్‌కు కాంస్యం



హైదరాబాద్, ఆట ప్రతినిధి: నాసిక్(మహారాష్ట్ర) వేదికగా జరిగిన జాతీయ ర్యాపిడ్ చెస్ టోర్నీలో రాష్ట్ర యువ ప్లేయర్ రాజా రిత్విక్ కాంస్య పతకంతో మెరిశాడు. బుధవారంతో ముగిసిన టోర్నీలో రిత్విక్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. మొత్తం 11 రౌండ్ల పాటు జరిగిన టోర్నీలో రిత్విక్ 8.5 పాయింట్లు సొంతం చేసుకున్నాడు. ఈ క్రమంలో ఏడు గేమ్‌లు గెలిచిన ఈ యువ జీఎం మూడు గేమ్‌లు డ్రా చేసుకోవడంతో ఒకటి ఓడిపోయాడు. రిత్విక్ ప్రస్తుతం రామరాజు దగ్గర శిక్షణ తీసుకుంటున్నాడు. జాతీయ ర్యాపిడ్ టోర్నీలో కాంస్యం సాధించిన రిత్విక్‌ను రాష్ట్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఎస్ ప్రసాద్ అభినందించారు. భవిష్యత్‌లో రిత్విక్ మరిన్ని విజయాలు సాధిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పరువు కోసం ఇంగ్లండ్ తహతహ..

## జోరుమీదున్న టీమ్‌ఇండియా

హిమాలయ పర్వత సానువుల్లో భారత్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్ ఆఖరి సమరానికి రంగం సిద్ధమైంది. చుట్టూ మంచు దుప్పటి కప్పుకున్నట్లు శ్వేత వర్ణంలో మెరిసిపోతున్న పర్వతాల మధ్య రెండు అత్యుత్తమ జట్లు తలపడబోతున్నాయి.ఇప్పటికే సిరీస్ దక్కించుకున్న టీమ్‌ఇండియా 4-1 లక్ష్యంగా బరిలోకి దిగుతుంటే..బజ్‌బాల్‌ను నమ్ముకున్న ఇంగ్లిష్ టీమ్ కనీసం పరువైనా దక్కించుకోవాలని తహతహలాడుతున్నది. రాంచీలోనే సిరీస్‌ను ఒడిసిపట్టుకున్న రోహిత్‌సేన.. ధర్మశాలలో ఇంగ్లండ్‌పై దరువు వేయాలని చూస్తున్నది.. మిగతా వేదికలకు భిన్నంగా కనిపిస్తున్న ధర్మశాల..ఆతిథ్య టీమ్‌కు అనుకూలిస్తుందా లేక ఇంగ్లండ్‌కు అన్నది మరికొన్ని గంటల్లో తేలనుంది. ఈ మ్యాచ్ ద్వారా అశ్విన్, బెయిర్‌స్టో వందో టెస్టు మార్క్‌ను అందుకోబోతున్నారు.మొత్తంగా రెండు జట్ల మధ్య హోరాహోరీ పోరు జరిగే ఆస్కారం ఉంది.

ధర్మశాల: భారత్, ఇంగ్లండ్ ఐదో టెస్టు పోరుకు సిద్ధమయ్యాయి. ధర్మశాల వేదికగా గురువారం నుంచి ఇరు జట్లు అమీతుమీ తేల్చుకునేందుకు కదనోత్సాహంతో కనిపిస్తున్నాయి. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 3-1ఆధిక్యంలో ఉన్న టీమ్‌ఇండియా..ధర్మశాలపై జెండా ఎగురవేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నది. రాంచీ టెస్టు విజయంతో ఆత్మవిశ్వాసంతో ఉన్న రోహిత్‌సేన..ఐదో పోరులోనూ అదే దూకుడు కనబరిచేందుకు పట్టుదలతో ఉంది. మరోవైపు బజ్‌బాల్‌ను నమ్ముకుంటూ భారీ అంచనాల మధ్య బరిలోకి దిగిన బెన్‌స్టోక్స్ సేన..హైదరాబాద్ టెస్టు మినహాయిస్తే..వరుసగా మూడు టెస్టుల్లో ఓటమిపాలై సిరీస్ చేజార్చుకుంది. మిగతా వేదికల్లో పిచ్‌లతో పోలిస్తే..భిన్నంగా కనిపిస్తున్న ధర్మశాలలో భారత్‌కు దీటైన పోటీనిచ్చేందుకు ఇంగ్లిష్ టీమ్ తహతహలాడుతున్నది. ప్రస్తుత ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ ర్యాంక్‌లో కొనసాగుతున్న టీమ్‌ఇండియా.. ఐదో మ్యాచ్ గెలిచి తమ ర్యాంకింగ్‌ను మెరుగుపర్చుకునేందుకు చూస్తున్నది. మరోవైపు వరుస ఓటములతో కుదేలవుతున్న ఇంగ్లండ్.. బజ్‌బాల్ ప్రయోగం తర్వాత తొలి టెస్టు సిరీస్‌ను కోల్పోయిన అపప్రదను మూటగట్టుకుంది.

మార్పులు, చేర్పులతో : ఇంగ్లండ్‌తో ఐదో పోరుకు భారత్ మార్పులు, చేర్పులతో బరిలోకి దిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా స్ట్రైక్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా తుది జట్టులోకి రానుండగా, యువ బౌలర్ ఆకాశ్‌దీప్‌సింగ్‌ను కొనసాగించాలా లేదా అన్నది సందిగ్ధంగా మారింది. ఒకవేళ పిచ్ పేస్‌కు అనుకూలించే అవకాశాలు కనిపిస్తే..బుమ్రా, సిరాజ్‌తో ఆకాశ్‌దీప్ తుది జట్టులో ఉండే అవకాశముంది. ఇదే జరిగితే చైనామన్ స్పిన్నర్ కుల్దీప్‌యాదవ్ తన స్థానాన్ని కోల్పోవాల్సి వస్తుంది. దీంతో ముగ్గురు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్ల కాంబినేషన్‌తో టీమ్‌ఇండియా పోటీకి దిగవచ్చు. బ్యాటింగ్ విషయానికొస్తే..యువ బ్యాటర్ రజత్ పాటిదార్ వచ్చిన అవకాశాలను చేజార్చుకుంటున్నాడు. ఆడిన మూడు టెస్టుల్లో 63 పరుగులతో నిరాశపరిచాడు. పాటిదార్‌ను తిరిగి కొనసాగిస్తారా లేక దేవదత్ పడిక్కల్‌కు చాన్స్ ఇస్తారా అన్నది తేలాల్సి ఉంది. వికెట్‌కీపర్, బ్యాటర్ ధృవ్ జురెల్ అంచనాలకు మించి అదరగొడుతుండగా, సర్ఫరాజ్‌ఖాన్ రాంచీ టెస్టులో నిరాశపరిచిన సంగతి తెలిసిందే. విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ గైర్హాజరీలో యువ క్రికెటర్లు అవకాశాలను అందిపుచ్చుకునేందుకు పట్టుదలతో ఉన్నారు. ఈ మ్యాచ్ ద్వారా సీనియర్ స్పిన్నర్ అశ్విన్ వంద మ్యాచ్‌ల క్లబ్‌లో చేరబోతున్నాడు. మరోవైపు ఇంగ్లండ్ టీమ్ ఇద్దరు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్లతో భారత్‌కు పోటీనివ్వబోతున్నది. బెయిర్‌స్టో ఈ మ్యాచ్ ద్వారా వంద మ్యాచ్‌ల మైలురాయిని అందుకోబోతున్నాడు. 2టెస్టుల్లో 700 వికెట్ల ఫీట్‌ను అందుకునేందుకు ఇంగ్లండ్ సీనియర్ పేసర్ అండర్సన్‌కు కావాల్సిన వికెట్లు 8టెస్టుల్లో 300 వికెట్ల క్లబ్‌లో చేరేందుకు జడేజా ఎనిమిది వికెట్ల దూరంలో ఉన్నాడు. 100ధర్మశాల టెస్టు ద్వారా అశ్విన్, బెయిర్‌స్టో 100 మ్యాచ్‌ల మైలురాయిని అందుకోబోతున్నారు.

జట్ల అంచనా భారత్: రోహిత్‌శర్మ(కెప్టెన్), జైస్వాల్, గిల్, పాటిదార్, జడేజా, సర్ఫరాజ్‌ఖాన్, జురెల్, అశ్విన్, కుల్దీప్‌యాదవ్-ఆకాశ్‌దీప్, సిరాజ్, బుమ్రా

ఇంగ్లండ్: క్రాలే, డకెట్, పోప్, రూట్, బెయిర్‌స్టో, స్టోక్స్(కెప్టెన్), ఫోక్స్, హార్ట్‌లే, వుడ్, బషీర్, అండర్సన్.



# పాక్ జట్టుకు సైనిక శిక్షణ.. ఎందుకో తెలుసా..?



వన్డే వరల్డ్ కప్‌లో విఫలమైన పాకిస్థాన్ జట్టు న్యూజిలాండ్ సిరీస్‌లోనూ తేలిపోయింది. కెప్టెన్లు మారినా ఆ జట్టు రాత మారలేదు. దానికి తోడూ స్టార్ ఆటగాళ్లు తరచూ గాయపడుతున్నారు.

ఈ ఏడాది టీ20 వరల్డ్ కప్ ఉన్నందున పాక్ క్రికెటర్ల ఫిట్‌నెస్ సమస్యకు ఆదేశ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఆదేశ సైనికులతో ఆటగాళ్లకు ప్రత్యేక శిక్షణ ఇప్పించనుంది. ఈ విషయాన్ని పీసీబీ కొత్త అధ్యక్షుడు మహ్సిన్ నఖ్వీ తాజాగా వెల్లడించాడు.

ఇస్లామాబాద్‌లోని టీమ్ హోటల్‌లో పాక్ ఆటగాళ్ల సమక్షంలో నఖ్వీ సైనిక శిక్షణ గురించిన వివరాలు తెలిపాడు. 'త్వరలోనే న్యూజిలాండ్, ఐర్లాండ్, ఇంగ్లండ్ సిరీస్‌లు ఉన్నాయి. శిక్షణ తీసుకునేందుకు సమయం ఎక్కడుంది. అందుకనే కకూల్‌లోని మిలిటరీ అకాడమీలో పాక్ ఆటగాళ్లకు 10 రోజుల ట్రైనింగ్ నిర్వహించనున్నాం. అందులో పాక్ సైనికులు వీళ్లకు సాయం చేయనున్నారు' అని నఖ్వీ వెల్లడించాడు.

పాకిస్థాన్ సూపర్ లీగ్ 9వ ఎడిషన్ ముగియగానే పాక్ బృందం శిక్షణ మొదలెట్టనుంది. మార్చి 28 నుంచి ఏప్రిల్ 8వ తేదీ వరకూ.. అంటే 10 రోజుల పాటు ఈ క్యాంప్ కొనసాగనుందని సమాచారం. ఈ క్యాప్ అనంతరం పాక్ జట్టు న్యూజిలాండ్, ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లు ఆడనుంది.

అవి ముగిశాక జూన్‌లో టీ20 వరల్డ్ కప్ ఫైనల్ ఉంది. 2022లో రన్నరప్‌గా నిలిచిన పాక్ ఈసారి టైటిల్ కొట్టాలనే కసితో ఉంది. ఆస్ట్రేలియా ఆతిథ్యమిచ్చిన పొట్టి ప్రపంచకప్‌లో పాక్ అదరగొట్టింది. బాబర్ ఆజాం సారథ్యంలోని దాయాది జట్టు టీమిండియా చేతిలో ఓడినా.. ఫైనల్‌కు దూసుకెళ్లింది. అయితే.. టైటిల్ పోరులో బట్లర్ సేన ధాటికి నిలవలేక కప్పు చేజార్చుకుంది.

ఈ ఏడాది జూన్ 1న టీ20 వరల్డ్ కప్ మొదలవ్వనుంది. ఈసారి వెస్టిండీస్, అమెరికాలు ఈ మెగా టోర్నీకి సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. న్యూయార్క్ వేదికగా జూన్ 9వ తేదీన భారత్, పాకిస్థాన్ మ్యాచ్ జరుగనుంది. దాంతో, చిరకాల ప్రత్యర్థుల మ్యాచ్ టికెట్ల కోసం అభిమానులు కోటి ఖర్చుపెట్టేందుకు సైతం వెనుకాడడం లేదు. అవును. దాయాదుల మ్యాచ్ టికెట్ కనీస ధర రూ.1.8 కోట్లు పలుకుతోంది.

# అశ్విన్‌కు వందో టెస్టు.. టీమిండియా 'గార్డ్ ఆఫ్ ఆనర్'..



భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కెరీర్‌లో మరో మైలురాయికి చేరుకున్నాడు. ఈ మధ్యే 500 వికెట్ల క్లబ్‌లో చేరిన ఈ ఆఫ్ స్పిన్నర్ వందో టెస్టు మ్యాచ్ ఆడతున్నాడు. ఈ సందర్భంగా ధర్మశాలలో హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్, భారత జట్టు ఆటగాళ్లు అశ్విన్‌ను ప్రత్యేక అభినందనలు తెలిపారు. కోచ్ ద్రవిడ్ వందో టెస్టు క్యాప్‌ను అశ్విన్‌కు బహూకరించాడు. అనంతరం అతడు భార్య ప్రీతి, ఇద్దరు కూతుళ్లతో కలిసి ఫొటోలు దిగాడు. డ్రెస్సింగ్ రూమ్ నుంచి అశ్విన్ మైదానంలో అడుగుపెట్టేటప్పుడు టీమిండియా ఆటగాళ్లు ఇరువైపులా నిలబడి 'గార్డ్ ఆఫ్ ఆనర్'తో గౌరవించారు.


అశ్విన్ కంటే ముందు 14 మంది భారత క్రికెటర్లు వందో టెస్టు మ్యాచ్ ఆడారు. కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, అనిల్ కుంబ్లే, దిలీప్ వెంగ్‌సర్కార్, ఇషాంత్ శర్మ, సౌరభ్ గంగూలీ, రాహుల్ ద్రవిడ్, ఛతేశ్వర్ పూజారా, విరాట్ కోహ్లీ, హర్భజన్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్, వీవీఎస్ లక్ష్మణ్‌లు వంద టెస్టులు పూర్తి చేసుకున్నారు. సచిన్ అందరికంటే ఎక్కుడావగా 200 మ్యాచులు ఆడాడు.

# కుల్దీప్, అశ్విన్ స్పిన్ మాయ.. ఇంగ్లండ్ ఆలౌట్



ధర్మశాల : ధర్మశాల టెస్టులో భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్‌లు తిప్పేశారు. టర్నింగ్ పిచ్ మీద భారత స్పిన్ త్రయం ధాటికి పర్యాటక జట్టు బ్యాటర్లు చేతులెత్తేశారు. దాంతో, ఇంగ్లండ్ జట్టు 218 పరుగులకే ఆలౌటయ్యింది. ఓపెనర్ జాక్ క్రాలే(79 ) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కీరీర్‌లో వందో టెస్టు ఆడుతున్న అశ్విన్ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. దాంతో స్టోక్స్ సేన భారీ స్కోర్ చేయలేకపోయింది. తొలి సెషన్ నుంచే ధర్మశాల పిచ్ స్పిన్‌కు అనుకూలించింది. దాంతో, కుల్దీప్ తన లెగ్‌బ్రేక్, గూగ్లీలతో ఇంగ్లండ్ బ్యాటర్లను వణికించాడు. శుభ్‌మన్ గిల్ సూపర్ క్యాచ్‌తో బెన్ డకెట్(27)ను వెనక్కి పంపిన కుల్దీప్.. ఆ తర్వాత జోరు పెంచాడు. తన వికెట్ల వేట ప్రారంభించిన కుల్దీప్.. ఆ తర్వాత ఉప్పల్ టెస్టు హీరో ఓలీ పోప్(11)ను ఔట్ చేశాడు. ఒకే ఓవర్లో రెండు వికెట్లు లంచ్ తర్వాత భీకర ఫామ్‌లో ఉన్న క్రాలేను సూపర్ డెలివరీతో బౌల్డ్ చేశాడు. డేంజరస్ జానీ బెయిర్‌స్టో(29), బెన్ స్టోక్స్(0)లను ఔట్ చేసి 5 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. జో రూట్(26)ను జడేజా వెనక్కి పంపాడు. ఆ తర్వాత వచ్చిన టామ్ హర్ట్లే(6), మార్క్ వుడ్(0)లను అశ్విన్ పెవిలియన్ పంపాడు. 194/8 తో టీకి వెళ్లిన ఇంగ్లండ్ ఆ తర్వాత కాసేపటికే అశ్విన్ స్పిన్ ఉచ్చులో పడి చివరి రెండు వికెట్లు కోల్పోయింది.

# అశ్విన్ ఖాతాలో మరో అద్వితీయ రికార్డు




హైదరాబాద్: రికార్డులు కొల్లగొడుతూ తనకు తానే సాటి అనిపించుకుంటున్న టీమిండియా బౌలింగ్ ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ఖాతాలోకి మరో రికార్డు వచ్చి చేరింది. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఇంగ్లండ్‌తో నేడు ప్రారంభమైన చివరిదైన ఐదో టెస్టులో బరిలోకి దిగిన అశ్విన్‌కి ఇది కెరియర్‌లో వందో టెస్టు మ్యాచ్. ఫలితంగా శతక టెస్టు ఆడుతున్న 14వ ఇండియన్‌గా రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించుకున్నాడు. 99 టెస్టుల్లో 507 వికెట్లు పడగొట్టిన అశ్విన్ 116 వన్డేల్లో 156 వికెట్లు తీసుకున్నాడు. 65 టీ20ల్లో 72 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. 35 సార్లు ఐదు వికెట్ల ఘనత సాధించగా, 8సార్లు 10 వికెట్లు చొప్పున పడగొట్టాడు.

అశ్విన్ 2011లో టెస్టుల్లో అడుగుపెట్టాడు. ఆ తర్వాతి నుంచి భారత టెస్టు జట్టులో ప్రధాన బౌలర్‌గా మారాడు. స్వదేశంలో టెస్టుల్లో అత్యధిక వికెట్లు సాధించిన అనిల్ కుంబ్లే రికార్డును బద్దలుగొట్టాడు. స్వదేశంలో 350 టెస్టు వికెట్ల మార్కును ఎప్పుడో దాటేశాడు. రాజ్‌కోట్ టెస్టులో 500 వికెట్ల మార్కును దాటేసి అనిల్ కుంబ్లే తర్వాత ఆ ఘనత సాధించిన రెండో ఇండియన్ బౌలర్‌గా రికార్డులకెక్కాడు. ఓవరాల్‌గా ఆ ఘనత సాధించిన 9వ బౌలర్ అశ్వినే. అతడి కంటే ముందు ముత్తయ్య మురళీధరన్, షేన్‌వార్న్, జేమ్స్ అండర్సన్, స్టువార్ట్ బ్రాడ్, కుంబ్లే, గ్లెన్ మెక్‌గ్రాత్, కోట్నీ వాల్స్, నాథన్ లయన్ వంటి దిగ్గజ బౌలర్లు ఉన్నారు.

దిగ్గజాల సరసన

నేటి టెస్టుతో అశ్విన్ భారత క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్ (200), రాహుల్ ద్రవిడ్ (163), వీవీఎస్ లక్ష్మణ్ (134), అనిల్ కుంబ్లే (132), కపిల్ దేవ్ (131), సునీల్ గవాస్కర్ (125), దిలీప్ వెంగ్‌సర్కార్ (116), సౌరవ్ గంగూలీ (113), విరాట్ కోహ్లీ (113), ఇషాంత్ శర్మ (105), హర్భజన్ సింగ్ (103), పుజారా (103) సరసన చేరాడు.

# దలైలామాను కలిసిన ఇంగ్లండ్ క్రికెట్ టీమ్

ధర్మశాల (హిమాచల్‌ప్రదేశ్) వేదికగా గురువారం (మార్చి 8) నుంచి భారత్‌తో జరగాల్సి ఉన్న ఐదో టెస్టుకు ముందు పలువురు ఇంగ్లండ్ ఆటగాళ్లు ఆధ్యాత్మిక గురువు దలైలామాను కలిశారు.

ధర్మశాలలోని దలైలామా నివాసంలో ఇంగ్లండ్ క్రికెటర్లు ఆయన దగ్గరకి వెళ్లి కాసేపు ముచ్చటించారు. ఈ మేరకు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ట్విటర్ (ఎక్స్) వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. రాంచీ టెస్టు తర్వాత కాస్త విరామం దొరకడంతో హిమాచల్‌ప్రదేశ్‌లో ఉన్న ప్రకృతి పరిసరాలను చుట్టి వస్తున్న ఇంగ్లీష్ క్రికెటర్లు తాజాగా దలైలామాను కలిశారు.

దలైలామాను కలిసినవారిలో ఇంగ్లండ్ క్రికెటర్లు జాక్ క్రాలే, టామ్ హార్ట్లీ, డాన్ లారెన్స్, ఒలీ పోప్, గస్ అట్కిన్సన్‌తో పాటు అసిస్టెంట్ కోచ్ మార్కస్ ట్రెస్కోథిక్ ఉన్నారు. ఇంగ్లండ్ క్రికెటర్లు దలైలామాతో కరచాలనం చేస్తూ భుజాన తెల్ల కండువాలు వేసుకున్న ఫోటోలను ఈసీబీ షేర్ చేసింది. కాగా, దలైలామాతో విదేశీ క్రికెటర్లు భేటీ అవడం ఇదే మొదటిసారి కాదు. గతేడాది వన్డే వరల్డ్ కప్ సందర్భంగా న్యూజిలాండ్ క్రికెట్ జట్టు.. ఆయన నివాసానికి వెళ్లి కొంతసేపు అక్కడ గడిపి వచ్చింది. ఇక భారత్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 1-3 తేడాతో చేజార్చుకున్న ఇంగ్లండ్.. ధర్మశాల టెస్టులో అయినా గెలిచి పరువు నిలుపుకోవాలని భావిస్తున్నది. నేడు ఇంగ్లండ్ తుది జట్టును కూడా ప్రకటించింది. రాంచీ టెస్టులో ఆడిన పేసర్ ఓలీ రాబిన్సన్‌ను తప్పించి మరో పేసర్ మార్క్‌వుడ్‌ను జట్టులో చేర్చింది.

ధర్మశాల టెస్టుకు ఇంగ్లండ్ జట్టు : జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, జానీ బెయిర్ స్టో, బెన్ స్టోక్స్, బెన్ ఫోక్స్, టామ్ హర్ట్లీ, మార్క్ వుడ్, జేమ్స్ అండర్సన్, షోయబ్ బషీర్

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**